ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-చిట్యాల

రవి కళాశాల 1991-93ఇంట ర్మీడియట్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం చిట్యాల పట్టణ కేంద్రంలోని విజియెస్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి గురువులు జగన్మోహన్ రావు, వెంకటేశ్వర్లు, రమేష్ రెడ్డి, గోవర్ధన్, శర్మలను సన్మాని ంచుకున్నారు. ఆహ్లాదకర వాతావరణంలో చిన్ననాటి జ్ఞాపకాలను గు ర్తుచేసుకుంటు ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో గోధు మగడ్డ మాధవరెడ్డి, కె శ్రీనివాస్ రెడ్డి, చెరుపల్లి శ్రీనివాస్, బొంతల ఉపేందర్ రెడ్డి, కె రాములు, మీలా ప్రభాకర్, శ్రీధర్,నాగరాజు, ఇ కవిత, కవితారెడ్డి, ఇ లక్ష్మీ పాల్గొన్నారు.

1

నవతెలంగాణ

నల్లగొండ

సోమవారం | సెప్టెంబర్ 02, 2024 | www.navatelangana.com

గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించండి

నవతెలంగాణ-చండూరు




సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న తరుణంలో మాలలో ఆరోగ్య శిబిరాల నిర్వహించాలని సీపీఐ(ఎం) మండల సహాయ కార్యదర్శి జేరిపోతుల ధనుంజయగౌడ్ ఆదివారం అని విలేక రులతో మాట్లాడారు మండల వ్యాప్తంగా డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వ్యాధులు రోజురోజుకి విజృంభి స్తు న్నాయన్నారు. పట్టణాలు, గ్రామాలలో ప్రజలు విష జ్వరాలతో అల్లాడు తున్నారన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయన్నారు. ఆసుపత్రుల్లో మందుల కొరత, మౌలిక సదుపాయాల కొరత, వైద్య సిబ్బంది కొరత లేకుండా చూడాలన్నారు. గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

- రెడ్ అలర్ట్ జారీ చేసిన జిల్లాల అధికారులు
- అందుబాటులో జిల్లాల వారీగా టోల్ ఫ్రీ నెంబర్లు
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నల్గొండ, ఖమ్మం, కరీంనగర్, వరంగల్, జనగామ, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, మహబూబాబాద్ వంటి 11 జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో ఆయా జిల్లాల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం ఉదయం 4 గంటల నుంచే వివిధ జిల్లాల కలెక్టర్లు, ఆర్ అండ్ బీ శాఖ క్షేత్రస్థాయి అధికారులతో నిరంతరం సమీక్షస్తున్న మంత్రి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఎలాంటి పరిస్థితుల్లోనైన ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వర్షాలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని చెప్పిన మంత్రి హైడ్రాతో గొలుసుకట్టు చెరువులను పునరు ద్ధరణ చేస్తున్నామని.. వచ్చే ఏడాది నుంచి హైదరాబాద్‌కు వరద ముంపు ఉండదని అయన చెప్పారు. ఇక నల్గొండ జిల్లాలో గత 24 గంటలుగా భారీ వర్షాలు కురుస్తుండటంతో పాటు, మరో మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రజలను కోరారు. వర్షం అంతకంతకు పెరు గుతున్న నేపథ్యంలో అధికా రులం దరు అప్ర మత్తంగా ఉండాలని, ఏ ఒక్కరూ విధులకు గైర్హాజరు కాకుండా చూసుకోవాలని కలెక్టర్ నారాయణ రెడ్డి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌కు ఆదేశాలు జారీ చేశారు. మున్సిపల్ సిబ్బంది వీధివీధిలో అలెర్ట్‌గా ఉండి మ్యాన్ హెూల్స్ అడ్డంకులను తొలగించి వర్షపునీరు వెళ్లేలా చూడాలని చెప్పారు. కూలిపోయేందుకు అవకాశం ఉన్న ఇండ్లలో ఉంటున్న ప్రజలను తక్షణం ఖాళీ చేయించాలన్నారు. ఎంతమంది ప్రజలు వచ్చినా ఇబ్బందులు రాకుండా ఉండేలా పునరావాసా కేంద్రాన్ని తక్షణం అందుబాటులోకి తేవాలని మంత్రి కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. ఏదైనా ఇబ్బందికర పరిస్థితులు ఉంటే ప్రభుత్వ కంట్రోల్ రూం ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి తెలియజేయాలని ఆయన కోరారు. ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు, ట్రాన్స్ కో, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, మున్సిపల్, పోలీసు, వ్యవసాయ శాఖ అధికారులంతా అందుబాటులో ఉంటూ ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని సూచించారు. తక్షణ సహాయం అవసరం ఉంటే.. 1800 4251 442 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలని సూచించారు.

పాత ఇండ్ల నుంచి కాళీ చేయించాలి

- వార్డెన్లు హాస్టల్లో ఉండి విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చూడాలి
- కలెక్టర్ నారాయణరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా నానిన పాత ఇండ్లు, మట్టి మిద్దెలు పడిపోయి ప్రాణహాని జరిగేందుకు అవకాశం ఉందని, అలాంటి ఇండ్ల నుండి ప్రజలను తక్షణమే కాళీ చేయించి సురక్షిత ప్రాంతాలలో ఉంచాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలపై ఆదివారం ఆయన జిల్లా, మండల స్థాయి అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి వర్షాల వల్ల రహదారులపై నీరు ప్రవహిస్తున్న చోట రవాణా పునరుద్ధరణ చేయాలని, అలాగే విద్యుత్, తాగునీటికి ఇబ్బందులు ఏర్పడినచోట తగు చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, లోతట్టు ప్రాంతాలలో నీరు నిలిచినట్టైతే వెంటనే నీటిని బయటకు పంపించాలని ఆదేదించారు. వర్షాల కారణంగా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకూడదన్నారు. శనివారం కేతేపల్లి మండలంలో 16.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయిందని, కొన్ని మండలాలలో 150, 140 మిల్లీమీటర్లు వర్షం నమోదయిందని, జిల్లావ్యాప్తంగా సరాసరిన 10 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు కలెక్టర్ తెలిపారు. ఆదివారం, అలాగే సోమవారం ఇంకా భారీ, అతి భారీ వర్షాలు ఉన్నాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఆయా శాఖల అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. పాతబడ్డ పాఠశాలలు, హాస్టళ్లలో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, వార్డెన్లు వారి వారి హాస్టల్లాలోనే ఉండి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని, ప్రత్యేకించి తాగునీరు,ఆహారం కలుషితం కాకుండా చూడాలని సూచించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల జిల్లా లోని రహదారులపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తగు చర్యలు తీసుకుంటామని, అంతేకాక సహాయక, పునరావాస చర్యల్లో పోలీసు యంత్రాంగం సహకారం ఉంటుందని తెలిపారు. అదనపు కలెక్టర్లు టి.పూర్ణ చంద్ర,జె.శ్రీనివాస్, పి ఆర్ ఆర్ అండ్ బి, ట్రాన్స్కో ఎస్ఈలు, వ్యవసాయ, వైద్య ఆరోగ్య, విద్య, పంచాయతీ, మున్సిపల్ శాఖల అధికారులు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివోలు, తహశీల్దార్లు మాట్లాడారు.

ఉగ్రరూపం దాల్చిన కృష్ణమ్మ

- 26 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల
- పర్యాటకుల సందడి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు ఆదివారం 5లక్షల క్యూసెక్కుల వరద ఉధృక్తి పెరిగి కృష్ణమ్మ ఉగ్రరూపం దాల్చింది. ఎగువ కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైలం జలాశయంకు వరద ఉధృతి కొనసాగుతుండడంతో 10 గేట్లను ఎత్తి జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 4,83,766క్యూసెక్కుల వరద నీటిని దిగువనున్న నాగార్జున సాగర్ రిజర్వాయర్‌కు విడుదల చేస్తున్నారు. దీనితో నాగార్జున సాగర్ డ్యామ్ 26క్రష్ట్ గేట్లను ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. 8గేట్లను 10 అడుగులు,18గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 4,97,524 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

నాగార్జునసాగర్ డ్యామ్ సమాచారం

నాగార్జునసాగర్ డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 587.90 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 305.9818 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 12,261 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 5292 క్యూసెక్కుల నీటిని, ఎడమ కాల్వద్వారా నీటి విడుదల లేదు.ఎస్సెల్బీసీ ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని,లోలేవల్ కెనాల్ ద్వారా నీటి విడుదల లేదు. రిజర్వాయర్ నుండి మొత్తం 4,83,766 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

పర్యాటకుల సందడి



ఆదివారం సెలవు దినం కావడంతో పర్యాటకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. నాగార్జునసాగర్ జలాశయం 26 క్రష్ట్ గేట్లనుండి జాలువారే కృష్ణమ్మ పరవళ్లను తిలకించేందుకు పర్యాటకులు ఆసక్తి చూపారు. నాగార్జునసాగర్ హిల్ కాలనీ లాంచీ స్టేషన్, డ్యామ్, జలవిద్యుత్ కేంద్రం, కొత్త వంతెన, పాత వంతెన వద్ద పర్యటకుల సందడి నెలకొంది. డ్యాం అందాలను చూస్తూ సెల్ఫీలు దిగుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో విద్యపై ప్రత్యేక దృష్టి

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్




కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో విద్యపై ప్రత్యేక దృష్టి సారించి పాఠశాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు నాణ్యమైన విద్యను అందించే దిశగా ఇప్పటికే అన్ని చర్యలు చేపట్టిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో పాఠశాల విద్యపై తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం రూపొందించిన రిపోర్ట్ ను ఆదివారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి డెవలప్మెంట్ ఫోస్ చైర్మన్ ఎం.వి.గోనారెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో పాఠశాల విద్యపై తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం సమగ్ర సమాచారం రూపొందించడం అభినందనీయమన్నారు. అదే విధంగా భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్, కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి, ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం, పాఠశాల విద్య ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం, స్కూల్ ఎడ్యుకేషనల్ కమిషనర్ ఇ.వి నర్సింహారెడ్డి, రిటైర్డ్ ఐఎస్ అధికారులు ఆకునూరి మురళి, వెంకట్ రెడ్డి, సైంటిస్ట్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, జెడ్పి సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, టీచర్స్ యూనియన్ నాయకులు గాలి హర్షవర్ధన్‌రెడ్డికి కూడా రిపోర్టును అందజేశారు.

జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

- నేడు పాఠశాలకు సెలవు
- కలెక్టర్, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్‌లో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



రానున్న రెండు రోజులు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపినందున అన్ని జిల్లాల యంత్రాంగాలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. భారీ వర్షాలపై ఆదివారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతికుమారి, డిజిపిలు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు డిప్యూటీ సీఎం ఖమ్మం నుండి హాజరై ఆదేశించారు..ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్‌లు నార్కట్‌పల్లి మండల తహసిల్దార్ కార్యాలయం నుండి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలకు ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా జిల్లా యంత్రాంగాలు తీసుకున్న చర్యల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. రెవెన్యూ, పోలీస్‌తో పాటు, ఇతర శాఖల సమన్వయంతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని చెప్పారు. ముఖ్యంగా విద్యుత్ శాఖ క్షేత్రస్థాయిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా చూడాలన్నారు. అలాగే స్థానిక పరిస్థితులను బట్టి సోమవారం పాఠశాలలకు సెలవులు ప్రకటించాలని ఆయన జిల్లా కలెక్టర్లు సూచించారు. రెవెన్యూ ,పోలీస్ యంత్రాంగాలు అప్రమత్తంగా ఉండాలి రాష్ట్ర రెవెన్యూ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భారీ వర్షాల నేపథ్యంలో రెవెన్యూ ,పోలీస్ యంత్రాంగాలు అప్రమత్తంగా ఉండాలని, ప్రాణ నష్టం జరగకుండా చూడాలని, సోమవారం సైతం పలు జిల్లాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రానున్న రెండు రోజులు అధికారులు, సిబ్బంది ఎవరికీ సెలవులను మంజూరు చేయవద్దని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమారి వర్షాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికాకుండా చూడాలని, నష్టం తక్కువగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమారి అన్నారు. అలాగే పంచాయతీరాజ్ ,గ్రామీణ తాగునీటి సరఫరా, వైద్య ఆరోగ్య అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భారీ వర్షాలలో ప్రజలకు అండగా ఉండాలని చెప్పారు.

వరద ఉధృతి తగ్గిన తర్వాత వాహనాలను అనుమతించాలి

- కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



చెరువులు వాగులు వంకలు పొంగిపొర్లే వద్ద నీళ్లఫ్లో తగ్గిన తర్వాత వాహనాలను అనుమతించాలని కలెక్టర్ సి నారాయణరెడ్డి, ఎస్పి శరత్‌చంద్ర పవార్ అధికారులకు ఆదేశించారు. మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామపంచాయతీ పరిధిలోగల రామంజపురం వెళ్లే మార్గంలో వర్షపు నీరు కారణంగా రాకపోకలకు అంతరాయం ఏర్పడి రోడ్డుపై నుంచి ఓవర్ ఫ్లో అవుతున్న నీళ్లనులో లెవెల్ కల్వర్టును జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఎస్ పి శరత్ చంద్ర పవార్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రహదారిపై నుంచి రాక పోక లను మరో రెండు గంటల వరకు నిలిపివేయాలని నీళ్ల ఫ్లో తగ్గిన తర్వాత అనుమతించాలని సూచించారు. వారి వెంట స్థానిక తాసిల్దార్ వెంకటేశ్వర్లు, స్థానిక ఎంపీడీవో బి.సుధాకర్, సిఐ నాగరాజు ఎస్సై క్రాంతి కుమార్ ఆర్ ఐ తరుణ్, పంచాయతీ కార్యదర్శి అలందర్ రెడ్డి ఇతర అధికారులు ఉన్నారు.

బాధితులకు పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగించిన ఎస్సై

నవతెలంగాణ-పెద్దవూర



జులై 28 వ తేదీన పెద్దవూర మండలకేంద్రానికి చెందిన బచ్చిరెడ్డి పుల్లారెడ్డి మండలకేంద్రంలోని చెక్‌పోస్టు వద్ద తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నాడు.స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీస్ సిబ్బంది సీఈఐఆర్ ద్వారా వెతికి వివో ఫోన్‌ను ట్రేస్ బాధితునికి ఆదివారం ఎస్సై వీరబాబు అప్పగించారు.ప్రజలు పోలీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆరోగ్య మిత్రాల నిరవధిక సమ్మె వాయిదా

నవతెలంగాణ-మర్రిగూడ

కొన్ని రోజులుగా తమ న్యాయమైన డిమాండ్స్ పై వివిధ రూపాలలో పోరాటం చేస్తున్న ఆరోగ్య మిత్రాలు సెప్టెంబర్ 2 నుండి నిరవధిక సమ్మెకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నారు.కానీ రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా,ప్రజలకూ కలిగే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని,వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఆదేశానుసారం తమ యొక్క సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ఆరోగ్యశ్రీ ఎంపాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలి

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జిల్లా వెంకటేశ్‌మాదిగ

నవతెలంగాణ-మర్రిగూడ

కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమ లుచేసి, ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎ మ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జిల్లా వెంకటేష్‌మాదిగ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.స్థానికసంస్థల ఎన్నికలలో 42శాతం బీసీ రిజర్వేషన్లను పెంచాలని, బీసీ కులగనణ చేయాలని అన్నారు.8 రోజులుగా గాంధీ హాస్పిటల్‌లో ఆమరణ నిరహారదీక్ష చేస్తున్న బత్తుల సిద్దేశ్వర్‌పటేల్, జక్కని సంజయ్‌కుమార్‌లను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్, మహనీయుల పొలిటికల్ ఫ్రంట్‌వారు చేపట్టిన ఆమరణ నిరాహారదీక్షకు మద్దతు తెలిపిందన్నారు.బీసీ నేతలు ఆమరణ నిరాహారదీక్ష చేస్తుంటే ప్రభుత్వం స్పందించడం లేదని పేర్కొన్నారు.ప్రభుత్వం తక్షణమే స్పందించాలని,లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని గోరింకలపల్లి గ్రామంలో ఆదివారం ము త్యాలమ్మ బోనాల పండుగ అం గరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మహిళలు ము త్యాలమ్మ తల్లికి నైవేద్యం ప్రసా దించారు. మహిళా భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దాసరి వీరార్జున్ రెడ్డి, నాయకులు చెట్టుపల్లి భాస్కర్, చెట్టుపల్లి జగన్, నర్సింగు వెంకటేష్, ఎల్లయ్య, మహిళా భక్తులు పాల్గొన్నారు.

వసతి గృహాలను పరిశీలించిన ప్రత్యేక అధికారి రాజ్ కుమార్

నవతెలంగాణ-పెద్దవూర



రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు హాస్టల్‌లో పరిస్థితులు, బిల్డింగ్ కండిషన్, పరిశుభ్రత, నీటి నిల్వ సామర్థ్యం, చెత్తాచెదారం తొలగింపును విధిగా పరిశీలించాలని జిల్లా స్థాయి అధికారులకు, మండల స్థాయి అధికారులను ఆదేశించినందున ఆదివారం పెద్దవూర మండలకేంద్రంలోని ఎస్సీ బాలుర, ఎస్టీ బాలుర, ఇంటిగ్రెటెడ్, ఆశ్రమ పాఠశాలను, కేజీబీవీ బాలికల పాఠశాలను మండల ఎంపీడీవో ఉమాదేవి తో కలిసి జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి మండల ప్రత్యేక అధికారి రాజ్‌కుమార్ పరిశీలించారు. ఈసందర్భంగా వసతిగృహాలలో పైకప్పులు, పరిసరాలు, బెడ్‌రూములు, స్నానపు గదులు, మరుగుదొడ్లు పరిశీలించారు. విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.మెనూ సక్రమంగా పెడుతున్నారా, భోజనం, కూరలు రుచిగా వుంటున్నాయా, స్టడీ ఎలావుందీ వివరాలు అడిగితెలుసుకొని సంతృప్తి వ్యకం చేశారు.వీరి వెంట వార్డెన్ బాలకృష్ణ, పెద్దవూర కార్యదర్శి విజయ్‌కుమార్ ఉన్నారు.

మూడుగుండ్లపై నిషేధం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని చెరువుగట్టులో గల శ్రీ పార్వతీ జడలరామ లింగేశ్వర స్వామి దేవస్థానమంలో సోమవారము జరిగే అమావాస్య పర్వదినం సందర్భంగా దేవస్థానానికి అధికసంఖ్యలో భక్తులు విచ్చేయు అవకాశము ఉన్నందున రాష్ట్ర వ్యాప్తంగా, నల్లగొండ జిల్లా వ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న భారీవర్షాలను దృష్టిలో ఉంచుకుని ఉన్నతాధికారుల సూచనలు మేరకు సెప్టెంబర్ 01-నుండి భారీవర్షాలు తగ్గుముఖము పట్టువరకు భక్తుల సౌకర్యర్థము మూడుగుండ్లపై గల శివలింగమును దర్శించుకొనుట నిషేధించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ నవీన్ కుమార్ పేర్కొన్నారు. గట్టుపైకి ఎలాంటి వాహనములు అనగా రెండు చక్రాల వాహనము, ఆటోలు, నాలుగు చక్రాలవాహనములు, భారీవాహనములు అనుమతించబడవు అని చెప్పారు. భారీ వర్షాల నేపథ్యంలో ఆలయమునకు వచ్చు భక్తులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని. సమస్త భక్తుల ను కోరారు.ం



- లోతట్టు ప్రాంతాలను సందర్శించిన ఎమ్మెల్యే బీఎల్ఆర్

72 గంటలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఎలాంటి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, 72 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని అధికారులను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) ఆదేశించారు. ఆదివారం ఆర్డిఓ కార్యాలయంలో మున్సిపల్, విద్యుత్ శాఖ, పంచాయతీరాజ్ పోలీస్, ఆర్‌డబ్ల్యూఎస్ ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ, ఎంపీడీవో, తదితర శాఖల అధికారులతో అత్యవసర సమావేశాన్ని ఎమ్మెల్యే బీఎల్ఆర్ నిర్వహించారు.ఏ ఒక్కరు కూడా అనుమతి లేకుండా సెలవులు పెట్టరాదన్నారు. ఏ సమాచారం అయినా కంట్రోల్ రూమ్‌కు తెలియజేయాలన్నారు. విద్యుత్ కోత విధించరాదన్నారు.లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాలపై అధికారులతో సమీక్షా సమావేశం రాత్రి 7 గంటలకు నిర్వహిస్తామన్నారు. అనంతరం మిర్యాలగూడ పట్టణంలోని షాబునగర్, తాళ్లగడ్డ, బంగారుగడ్డ తదితర లోతట్టుప్రాంతాలను సందర్శించి ఆయా కాలనీవాసులతో మాట్లాడారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ ఎండి.యూసుఫ్ తహసీల్దార్ హరిబాబు, ఎంపీడీవో శేషగిరిశర్మ, వన్టౌన్ సీఐ కోట కర్నాకర్,టూ టౌన్ సీఐ నాగార్జున, ఎస్ఐలు, రెవెన్యూ ఆర్ఐలు రామకృష్ణ సత్యనారాయణ, విద్యుత్, ఇరిగేషన్, ఆర్అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖల మున్సిపల్ శాఖ అధికారులు, సిబ్బంది, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నవతెలంగాణ-నకిరేకల్

జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి కోరారు. ఆదివారం ఆయన నకిరేకల్ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల పై అంతస్తులో వర్షపు నీరు లీకేజీ ద్వారా వస్తున్నదని తెలుసుకొని పరిశీలించేందుకు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి నకిరేకల్ వచ్చిన సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. శనివారం రాత్రి నుండి ఆదివారం ఉదయం వరకు జిల్లాలో సరాసరి 10 సెంటీమీటర్ల వర్షపాతం నమో దయ్యిందని, కేతేపల్లి మండలంలో అత్యధికంగా 16.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, కొన్ని మండలాలలో 15 ,14 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయ్యిందని తెలిపారు. ఆదివారం, సోమవారం సైతం జిల్లాలో వర్ష సూచన మేరకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లను సంప్రదిస్తే ప్రభుత్వ పాఠశాలలు, లేదా గ్రామ పంచాయతీ, ఇతర ప్రభుత్వ సంస్థలలో వసతి కల్పిస్తారని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మొదలుకొని జిల్లా అధికారుల వరకు సెలవులను రద్దు చేసుకొని అందరు క్షేత్రస్థాయిలోనే ఉన్నారని చెప్పారు. వర్షాల నేపథ్యంలో సోమవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నకిరేకల్ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల పై అంతస్తులో వర్షపు నీరు చిన్నగా కురుస్తున్నదని దాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని నకిరేకల్ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల గురుకుల పాఠశాలకు ఆదివారం, సోమవారం సెలవు ప్రకటిస్తున్ననట్లు తెలిపారు. అంతేకాక కిచెన్, స్టోర్ రూమ్ లను తనిఖీ చేశారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌లు అమ్మనబోలు మండల కేంద్రం శివారులో మూసి వాగు అమ్మనబోలు-శాలిగౌరారం మధ్య ఉన్నలో లెవెల్ కాజ్ వే పై పొంగి ప్రవహిస్తూ రాకపోకలకు ఇబ్బందులు కలిగిన నేపథ్యంలో అక్కడికి వెళ్లి తనిఖీ చేశారు. పొంగి ప్రవహిస్తున్న కాజ్ వే వద్ద ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజలు కాజ్ వేపై ప్రవహిస్తున్న నీటిని దాటే ప్రయత్నం చేయవద్దని కోరారు. స్పెషల్ ఆఫీసర్ కిరణ్ కుమార్, మైనార్టీ రెసిడెన్షియల్ గర్ల్స్ పాఠశాల ప్రిన్సిపల్ స్రవంతి ,ఎంపీడీవో చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ బాలయ్య, తహసిల్దార్ జమీరుద్దీన్, వ్యవసాయ అధికారి జానీమియా ఉన్నారు.

నేడు కళాశాలలకు సెలవు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

భారీ వర్షాల దృష్ట్యా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలోని కళాశాలలు అన్నిటికీ సోమవారం సెలవు ప్రకటిస్తున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు

పత్తిలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

నవతెలంగాణ-కేతపల్లి

ప్రస్తుతం అధిక వర్షాలు కురుస్తుండడంతో పత్తి చేలలో యాజమాన్య పద్ధతులు పాటింనట్లయితే అధిక దిగుబడులు పొందవచ్చని కేతపల్లి మండల వ్యవసాయ అధికారి బి పురుషోత్తం అన్నారు. ఆదివారం కేతపల్లిలో అధిక వర్షాలకు నీరు నిల్వ ఉన్న, నేలకు ఒరిగిన పత్తి చేలను పరిశీలించారు. రైతుసోదరులు వర్షం ఆగిన తర్వాత పత్తి మరియు వరి పొలాలలో నీరు నిలబడకుండా కాలువలు తీసి నీరు పొలాలలో నిలువకుండా మళ్లించాలి అని చెప్పారు. అదేవిధంగా ఈ వర్షాలకు బాక్టీరియా తెగులు ఆశించే అవకాశం ఉందని ,కావున వర్షాలు తగ్గిన తరువాత కాపర్ ఆక్సీ క్లోరైడ్ ముందు ను నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమములో ఏ ఈ ఓ లు , రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.



పునరావాసకేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్



నవతెలంగాణ కోదాడరూరల్

పట్టణంలోని సిసి రెడ్డి కాన్వెంట్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పటవర్ ఆదివారం పరిశీలించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు పట్టణంలోని సిసి రెడ్డి కాన్వెంట్లో పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు అధికారులు చేశారు. పునరావాస కేంద్రానికి వచ్చిన వారికి తగిన సౌకర్యాలు కల్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, ఎమ్మార్వో సూరయ్య, ఆర్ ఐ రాజేష్, రాజేష్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మహాసభను జయప్రదం చేయాలి'

నవతెలంగాణ-చివ్వెంల

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పాత వ్యవసాయ మార్కెట్లో జరుగు సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మండల మహాసభలు జయప్రదం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎంపీఆర్డి జిల్లా అధ్యక్షులు అర్వపల్లి లింగయ్య కోరారు. మండల పరిధిలోని గుంపుల తిరుమలగిరి గ్రామంలో మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరిస్తూ ఆయన మాట్లాడారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న వికలాంగులకు రూ.6 వేల పెన్షన్ వెంటనే అమలు చే చేయాలని వికలాంగులకు అందిస్తున్న 21 రకాల సర్టిఫికెట్లను ఎలాంటి షరతులు లేకుండా అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ఐదు శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు కొల్లూరు బాబు, తదితరులు పాల్గొన్నారు.

వర్ష బీభత్సం.. అపార నష్టం



కోదాడరూరల్..

- జిల్లా వ్యాప్తంగా దంచికొట్టిన వానలు
- నీట మునిగిన పంటచేలు, కాలువలకు గండ్లు
- సాగర్ఎడమకాలువకు గండి
- నేడు గండిపడ్డ ప్రాంతానికి రానున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

నాగార్జున సాగర్ ఎడమ ప్రధాన కాలువ 133 కిలోమీటర్ కాగిత రామచంద్రాపురం, 135 కిలోమీటర్ నాయకన్ గూడెం వద్ద రెండు చోట్ల ఆదివారం మధ్యాహ్నం గండి పడింది. సాగర్ కాలువ 50 ఏళ్ల చరిత్రలో తొలిసారి ఈ ప్రాంతంలో గండి పడటంతో గ్రామస్థులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. తొలుత మండలంలోని చాకిరాల ప్రాంతంలో గండి పడతదని అంచనా వేసిన అధికారులు ఆ ప్రదేశానికి ఎవరు వెళ్లకుండా పోలీస్ పహారాను ఏర్పాటు చేశారు. ప్రమాదం సంభవిస్తదని భావించిన ప్రదేశానికి జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ద్విచక్ర వాహనంపై వెళ్లి సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కేఆర్సీపురం 133 కిలో మీటర్ రాయి ఈటి బ్రిడ్జ్ (చిలకల వంతెన) ప్రాంతంలో కట్ట కోతకు గురవడంతో ఒక్క సారి గా నీరు పంటపొలాల్లోకి చేరింది. మట్టి కోతకు గురై గండి క్రమంగా పెరుగుతుండటంతో నీటి ప్రవాహం వందల ఎకరాల పంట పొలాలను ముంచుతూ గ్రామంలో ని కాకి చెరువు కట్ట వరకు చేరటం, మరో పక్క ఎస్సీ కాలనీకి తాకింది. స్థానిక తహసీల్దార్ వసిమళ్ల సరిత, ఎంపీడీఓ సయ్యద్ ఇమామ్, ఎస్సై అజయ్ కుమార్ లు ముందస్తు చర్యల్లో భాగంగా వరద ప్రభావ ప్రాంతంలో నివసిస్తున్న కుటుంబాలను స్థానిక జిల్లా పరిషత్తు పాఠశాలలోకి



తరలించేందుకు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలోనే కూసుమంచి మండలం నాయకన్ గూడెం సమీపంలో గల రంగుల వంతెన 135 కిలో మీటర్ వద్ద మరో గండి పడటంతో కాలువ లోని నీటి ప్రవాహం ఒక్కసారిగా సుమారు 20 అడుగుల కిందికి చేరుకుంది. నీటి ప్రవాహం ఉధృతంగా కొనసాగుతుండటంతో అటువైపుగా ప్రజలు ఎవరూ వెళ్లకుండా వుండేలా అధికారులు స్పెషల్ బ్రాంచ్ పోలీసులను రప్పించి బందోబస్తు నిర్వహించారు. గండి ప్రాంతాలను జిల్లా అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, ఎన్నెస్పీ ఎస్ ఈ రమేష్ గౌడ్, డివిజన్ -3 డీఈలు రామకృష్ణ, రఘు, మునగాల సర్కిల్ ఇన్ స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, తహసీల్దార్ వసిమళ్ల సరిత, ఎంపీడీఓ సయ్యద్ ఇమామ్, ఎస్సై అజయ్ కుమార్, ఎంపీఓ లు విజయకుమారి, ఇరిగేషన్ ఏఈలు, పంచాయతీ రాజ్ సిబ్బంది పరిస్థితి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. నేడు రాష్ట్ర భారీ నీటిపారుదలశాఖ మంత్రి నామీద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉదయం నాగార్జున సాగర్ ఎడమ కాలువ గండి పడ్డ ప్రదేశాన్ని సందర్శించనున్నారు. ప్రమాద పరిస్థితిని సమీక్షించనున్నట్లు సమాచారం. ఆయనతో పాటు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి తదితరులు రా నున్నారు.

వర్ష ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ..

భారీ వర్షాల కారణంగా చెరువులు వాగులు నిండుకొని రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి, వరదల వల్ల ప్రజల రాకపోకలకు ఇబ్బంది వున్న ప్రదేశాలు నడిగూడెం ,కోదాడ రూరల్ పరిధి జాతీయ రహదారిపై నల్లబండగూడెం వద్ద వరద పరిస్థితులు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా లో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా సహాయక చర్యలు విస్తృతంగా చేపట్టాము అన్నారు. అత్యవసర సమయాల్లో డయల్ 100 కు, స్థానిక పోలీసులకు, జిల్లా స్పెషల్ బ్రాంచ్ కంట్రోల్ రూమ్ 8712686026 ఫోన్ చేసి పోలీసు సాయాన్ని పొందవచ్చు అని అధికారులు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి నాగేశ్వరరావు, డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు,



మఠంపల్లి..

కోదాడ రూరల్ ఇన్స్పెక్టర్ రజిత, మునగాల సీఐ రామకృష్ణా, ఉన్నారు.

అలాగే.. మండల పరిధిలోని కూచిపూడి గ్రామం శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి జలదిగ్బంధంలో చిక్కుకుంది. గ్రామ శివారులోని అంతరగంగా వాగు పొంగి పోర్లడంతో రాక పోకలు నిలిచిపోవడమే కాక ఒక స్కూల్ బస్సు, రెండు లారీలు, డోజర్ వరద ఉధృతికి కొట్టుకుపోగా ఎలాంటి ప్రాణ నష్టం మాత్రం జరగలేదు. మేకలు,కోళ్ల దుకాణం సముదాయాలు, గడ్డి వాములు కొట్టుకుపోయి సుమారు 500క్వింటాళ్ల బియ్యం, 1000 పై చిలుకు ధాన్యం బస్తాలు నీట మునిగి కంటికి కనిపించని ఆర్థిక నష్టం జరిగింది. గ్రామంలోని చాలా ఇళ్ళు జల దిగ్బంధం కాగా కోతలు ఏర్పడి తీవ్ర అవస్థలు పడుతున్నారు.అంతరగంగా వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేస్తే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు కోరుతున్నారు.

మఠంపల్లి: గతంలో ఎన్నడూ లేనివిధంగా వర్ష బీభత్సవానికి అపార నష్టం జరిగింది. శనివారం రాత్రి నాలుగు గంటలకు కురిసిన వర్షంతో మండలంలో మూడు చెరువుల తెగాయి. వేములూరు ప్రాజెక్టు పొందుపరడంతో వేయి ఎకరాలు నీటమునిగాయి. చెన్నాయపాలెం వద్ద రోడ్డు తెగి మఠంపల్లి పాలకీడు మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వర్షం సృష్టించిన బీభత్సాన్ని తెలుసుకుని కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ ఉదయం ఏడు ఏడు గంటలకే పెదవీడు చేరుకొని అక్కడ నుంచి మండల కేంద్రలో నీటమునిగిన దళిత కాలనీ ఇండ్లను తెగిన చౌటపల్లి చెరువును పరిశీలించారు.7,8 దశాబ్దాల క్రితం నిర్మించిన చౌటపల్లి ఊర చెరువు, మండల కేంద్రంలోని మామిళ్ళ చెరువు,



మఠంపల్లి..



మఠంపల్లి..

బక్కమంతులగూడెం చెరువు లకు పలుచోట్ల గండ్లు పడి మీటర్ల కొద్ది చెరువు కట్టలు తెగి చెరువుల కింద సాగు చేస్తున్న వంట పొలాలు పూర్తిగా ఇసుక మేడలతో ఆపరాలతో నిండుకొని రైతులకు తీవ్ర నష్టం జరిగింది. వేములూరు వాగు పొంగి పొరడంతో ఆకుల నుండి మట్టపల్లి కృష్ణానది వరకు 300 ఎకరాలు నీట మునిగాయి. అనేక వ్యవసాయ మోటార్లు కొట్టుకుపోయాయి. మామిళ్ళ చెరువులో రెండు సంవత్సరాలుగా పెంచుతున్న చేపలు కొట్టుకోవడంతో 40 లక్షల చాపలు కొట్టుకుపోయాయని మత్స్యకారులు వాపోయారు.వ్యవసాయ అధికారులు వెయ్యి ఎకరాల్లో పంట నష్టం జరిగి ఉంటుందని ప్రాథమిక అంచనా కొచ్చినట్లు తెలిపారు.వర్షబీభత్సం పరిశీలించిన కలెక్టర్ అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు. ఆర్డీవో శ్రీనివాసులు తాసిల్దార్ మంగారాతోడ్ ఎంపీడీవో నర్సింగ్ నాయక్ తదితరులు కలెక్టర్ ఉన్నారు. తాసిల్దార్ మండల కేంద్రంలో ఉండి దళిత కాలనీవాసులకు భోజన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. వరంగల్ జిల్లా కైసముద్రం వద్ద రైల్వే లైన్ తెగిపోవటంతో పలు ప్యాసింజర్ రైలను మఠంపల్లి మీదుగా గుంటూరు,హైదరాబాద్ ప్రాంతాలకు మళ్ళించారు.

నూతనకల్

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి అపారమైన నష్టం కలిగింది రాత్రి కురిసిన వర్షానికి ప్రతి గ్రామానికి రాకపోకలు బంద్ అయ్యాయి. ఇన్‌చార్జ తహసీల్దార్ శ్రవణ్



నూతనకల్..

కుమార్ ఎంపీడీవో సునీత ఆర్ఐ ప్రసాద్ నష్టం జరిగిన గ్రామాలను సందర్శించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాల గ్రామంలో ముత్యాలమ్మ కుంట కట్ట తెగిపోవడంతో పక్కనే ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరి కూడా కూలింది స్కూల్లోకి భారీ నీళ్ల నిలిచి కంప్యూటర్లో ఇతర సామాగ్రి మునిగిపోయాయి. అదే గ్రామంలో సుమారు 49 ఇండ్లలో నాలుగు ఫీట్ల లోతు నీళ్ల నిలువ ఉండడంతో దుస్తులు, అందరి ఇండ్లలో కలిపి సుమారు 100 క్వింటల బియ్యం పెసల్లు, వంట సామాగ్రి నీట మునిగిందనీ, సుమారు 15 మేకలు వరదలో కొట్టకపోయాయని పాక్షికంగా నాలుగు ఇండ్లు కోల్పోయనీ తెలిపారు. మాచన పెల్లి గ్రామంలో రైతులు తమ పశువులను వ్యవసాయ భూమి వద్ద కట్టేసి ఇంటికి వచ్చిన సమయంలో భారీ వర్షంతో ఐదు పశువులు నీటిలో మునిగి చనిపోయాయని తెలిపారు.

ముంపు ప్రాంతాలను సందర్శించిన జిల్లా కలెక్టర్..

కోదాడలో వర్ష బీభత్సానికి గురైన వార్డులను జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవార్ ఆదివారం ఉదయం పరిశీలించారు. వరద, సమస్యలను అరికట్టడానికి చేపట్టవలసిన చర్యలపై కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణకు తహసీల్దార్ సూరయ్యకు ఆదేశాలు జారీ చేశారు. ఆయన వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల రమేష్, కమిషనర్ రమాదేవి, బిజెపి నాయకులు హనుమంతరావు, పలువురు వార్డు కౌన్సిలర్లు ఉన్నారు.

మునగాల: మండలంలో భారీ వర్షాలు కరిశాయి. పల్లపు ప్రాంతాలు



మునగాల..

జలమయం అయ్యాయి. చెరువువులు కుంటల్లోకి నీరు చే రింది.మాధవరం పెద్ద చెరువుతో పాటు మొద్దులు చెరువు. ఎర్ర చెరువుతో పాటు మండలంలోని అన్ని చెరువులు అలుగులు పో స్తున్నాయి.వాగుల పరిధిలో సాగు చేసిన పంట పొలాలు నీటము నిగి పోయాయి.పత్తి చేలల్లో నీరు నిలబడింది.గణప వారం వద్ద వా గు ప్రవహిస్తుంది.ముకుందాపురం కొత్త వూరుకు వెళ్ళే రహదారి వ ర్షపు నీటికి కోతకు గురైంది. అదే గ్రామంలో ఎస్సీ కాలనీలో మోకా ళ్ళ లోతు నీరు నిలిచింది.మున గాల మండల కేంద్రంలో రాత్రి పది గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.పాత గోడలు కూ లి పోయాయి.వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికా రులు హెచ్చరిస్తున్నారు.మండ లం181.7మి.మి. వర్షం పాతం నమోదైనట్లు రెవిన్యూ అధికారు లు తెలిపారు.



పెన్‌పహాడ్

పెన్‌పహాడ్: గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామానికి పటాన్ గౌశాభి, అనంతారం గ్రామానికి చెందిన మామిడి వెంకటేశ్వర్లు ఇల్లులు పాత గోడలు కావడంతో వర్షం నీటికి నానడంతో శనివారం రాత్రి కూలిపోయాయి. దాంతో మామిడి వెంకటేశ్వర్లు భార్య ఇద్దరు పిల్లలతో వర్షంలో రోడ్డున పడ్డారు. కూలిన గోడలు కుటుంబ సభ్యులు ఎవరి మీద పడకపోవడంతో ప్రమాదం తప్పిందని, తమని ఆదుకోవాలని కోరుతున్నారు. అయితే కూలిన ఇండ్లను ఇంచార్జి తహసిల్దార్ లాలునాయక్ ఆదేశాల మేరకు ఆర్ఐ రంజిత్ రెడ్డి పరిశీలించి పంచనామా నిర్వహించారు.

మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి :ఎంపీడీఓ



మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఓ జంజనాల వెంకటేశ్వర్లు అన్నారు. భారీ వర్షాలు నేపథ్యంలో ఇంచార్జి ఎమ్మార్వో ధరావత్ లాలునాయక్, ఎస్ఐ పెరిక రవీందర్ తో కలిసి మండలంలోని అన్నారం, దోసపహాడ్, అనంతారం, అనాజిపురం గ్రామాలను పరిశీలించి వర్ష బీభత్సాన్ని అంచనా వేశారు. ఈ సందర్భంగా రోడ్డుకి అడ్డంగా ఉన్న చెట్లను తొలగించారు. దోసపహాడ్ గ్రామంలోని నాగార్జున సాగర్, మూసి కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సోమయ్య, వేణు పాల్గొన్నారు.



మద్దిరాల..

మద్దిరాల: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడిన ద్రోనితో రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చెరువులు కుంటలు నిండి అలుగులు పోస్తున్నాయి. మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లోనూ వీధులు రహదారులు ఇండ్లు జలదిగ్బంధమయి మునిగిపోయాయి గ్రామాల గ్రామాల మధ్యన రోడ్లు ధ్వంసం కావడంతో రాకపోకలు బంద్ అయ్యాయి గత 40 సంవత్సరాలలో ఇలాంటి వర్షం మునుపెన్నడూ చూడలేదని గ్రామస్తులు వాపోతున్నారు రెండు రోజుల్లో వర్ష బీభత్సానికి గ్రామాలన్ని అతలాకుతలం అయ్యాయి వరదలు ఎక్కువగా వచ్చే ప్రాంతాలకు గ్రామాల్లో ప్రజలు వెళ్లకుండా తహశీల్దార్ అమీన్ సింగ్ ఎస్సై మెతుకు వీరన్నలు ప్రజలను అప్రమత్తం చేశారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వర రావు

నవతెలంగాణ-మునగాల



తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను, ప్రజలను ఆదు కోవాలని నుంచి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వరి, పత్తి, మిర్చి పంటలు నష్టపోయిన వారికి వెంటనే నష్టపరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. నష్టాలను అంచనా వేసి బాధిత కుటుంబాలను ఆదుకోవాలి సూచించారు. అధికారులు వెంటనే గ్రామాలలో పర్యటించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఇండ్లు కూలిపోవడంతో ప్రజలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమి ట్టాడుతున్నారని ప్రభుత్వం వారి కి సహాయక కేంద్రాలకు తరలించి భోజనం సౌకర్యం కల్పించాలని కోరారు. ఇల్లు కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లించి, వారికి ఇం దిరమ్మ ఇండ్లు మంజూరు చేయా లన్నారు.నిత్యవసర వస్తువులు, వంట సరుకులు వెంటనే అందజే యాలని ప్రభుత్వాన్ని కోరారు. మండల వ్యాప్తంగా సిపిఎం నాయకులు కార్యకర్తలు వరద స హాయక చర్యలు చేపట్టాలని కో రారు.

నీటి నిల్వపై సమాచారం అందజేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మున్సిపల్ కేంద్రంలోని సూర్యాపేట రోడ్డులో కోపరేటివ్ బ్యాంకు వద్ద రోడ్డుపై భారీగా వర్షపు నీరు నిలవడంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడింది. పరిస్థితిని తెలుసుకున్న చైర్మన్ శాగంటి అనసూయ రాములు ఉదయం ఐదు గంటలకే సంఘటన స్థలానికి చేరుకొని మునిసిపల్ సిబ్బంది, తహశీల్దార్ సిబ్బంది పోలీసువారి సహాయంతో రోడ్డుపై నిలిచిన నీటిని జెసీబీ సహాయంతో తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేయించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జాన్ మమ్మద్, ఇన్చార్జి కమిషనర్ బుచ్చిబాబు, ఎస్సై సురేష్, వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు. భారీ వర్షాల దృష్ట ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వార్డులలో కాలనీలల్లో నీరు నిలిచినట్లయితే మునిసిపల్ కార్యాలయంకు ఫోన్ ద్వారా సంప్రదించాలని కోరారు, తక్షణ సాయం అందించడానికి అన్ని శాఖల అధికారులు సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. 9963736687, 9885276690 నంబర్లకు సంప్రదించాలన్నారు.

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-పెన్‌పహాడ్

బంగాళ ఖాతంలో ఏర్పడిన వాయు గుండం కారణంగా తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నష్ట పోయిన ప్రజలను ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని భక్తాలపురం గ్రామంలో వర్దలకు నష్టపోయిన పొలాలను ఆదివారం స్థానిక పార్టీ నాయకులు, రైతులతో కలిసి అయన పరిశీలించి మాట్లాడుతూ ఇప్పటికే నాట్లు వేసిన చెరువు కింది భూముల పంటలు పూర్తిగా మునిగిపోయాయని దీంతో పేద రైతులు తీవ్రంగా నష్టోతున్నారని అయన అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే మండలంలో పలుగ్రామాల అంతర్గత రోడ్లు వర్షం తాకిడికి కొట్టుకు పోయాయని, రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని భక్తాలపురం గ్రామం నుండి తిరుమలగిరి వెళ్ళే మార్గంలో దొలకలకుంట రోడ్డు దగ్గర బిడ్జి నిర్మాణం, తిరుమలగిరి దగ్గర రోడ్డు డ్యాం నిర్మించాలని రంగయ్యగూడెం చెరువు అలుగు నుండి వరద ఉధృతి రాక పోకలకు ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగస్తులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారని నెమ్మాది అవేదన వ్యక్తం చేశారు. వరదలకు కొట్టుక పోయిన పొలాలకు ఎకరానికి 25వేలు రూపాయలు, కూలిపోయిన ఇండ్లకు 10 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, తిరుమలగిరి నుండి నూర్జహాన్ పేట వరకు బీటి రోడ్డు వేసి 15 సవంత్సరాలు కావస్తున్నదని దీంతో రోడ్డు మొత్తము గుంటలమయమైందని ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే రోడ్డు వెడల్పు చేసి అదనంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు నెమ్మాది అడివయ్య వీరయ్య గోపాలదాస్ శ్రీరాములు, పసుపులేటి రమేష్, ఇరుగు రమేష్, గోపాల్ దాస్ వెంకన్న, నెమ్మాది గోపాల్, సైదులు, ఇరుగు జానయ్య, కిరణ్, బోడయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి, రైతులకు మధ్య వారధి రైస్ మిల్లర్స్

- రారైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పాడి గణపతిరెడ్డి
- జిల్లా అధ్యక్షుడిగా కొండమీద గోవిందరావు ఏకగ్రీవంగా ఎన్నిక

నవ తెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ రాష్ట్రంలోని రా రైస్ మిల్లర్స్ ల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని రా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పాడి గణపతి రెడ్డి అన్నారు.ఆదివారం స్థానిక ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు ప్రభుత్వానికి మధ్యన వారధిగా ఉన్న రా రైస్ మిల్లర్స్ ఈ వ్యవస్థను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.ఈ సందర్భంగా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా కొండమీది గోవిందరావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం గోవిందరావు మాట్లాడుతూ రా రైస్ మిల్లర్స్ లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ అధికారులు,ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం వద్ద బకాయిలుగా ఉన్న మిల్లింగ్ చార్జీలు,డ్రై ఏజ్ చార్జీలు,ట్రాన్స్పోర్ట్ చార్జీలు, సోడియం



చార్జీలను ప్రభుత్వం వెంటనే చెల్లించి ప్రభుత్వం మిల్లర్లను ఆదుకునే అండగా నిలవాలని కోరారు.తన ఏకగ్రీవ ఎన్నికలో సహకరించిన సూర్యాపేట,కోదాడ, తిరుమలగిరి,హుజూర్నగర్, గరిడేపల్లి ప్రాంతాల్లోని రా రైస్ మిల్లర్స్ లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర కమిటీ పిలుపుతో మిల్లర్స్ ల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా పని చేస్తారని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రా రైస్ మిల్లర్స్ లు సుందరి నాగేశ్వరరావు, అనుప్ రెడ్డి, అర్వపల్లి సుధాకర్,నాగరాజు, గజ్జి వెంకటేశ్వర్లు,మట్టారెడ్డి, నరసింహారావు, పరమాత్ముల మధు,సైదులు,ఉపేందర్,వట్టే గణేష్,మురళి తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై బెదిరింపులు మానుకోవాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకాంత్ వర్మ

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రొఫెసర్ కె.నాగేశ్వర్‌పై బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితం అని, దీనిని ఖండిస్తూ ప్రొఫెసర్ కె నాగేశ్వర్ మాట్లాడితే తన అనుచరులతో ఫోన్ కాల్స్ చేసి బెదిరించడం దుర్మార్గపు చర్యఅని తక్షణమే ప్రొఫెసర్ కె నాగేశ్వర్ పై బెదిరింపులు మానుకోవాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రొఫెసర్ కె నాగేశ్వర్ సోషల్ మీడియాలో ప్రభుత్వ విధానాలపై గత అనేక సంవత్సరాలుగా మాట్లాడుతున్నారని ఆయన అభిప్రాయాలను స్వేచ్ఛగా చెబుతున్నారని తెలిపారు. ఆయన మాటలను, ఆయనను ఈటెల వక్రీకరించి, అవమానపరిచే విధంగా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. పైగా బహుజన నాయకుడి పేరుతో తన అనుచరులు, బిజెపి కార్యకర్తలతో ఫోన్ కాల్స్ చేయించి బెదిరింపులకు పాల్పడడం దుర్మార్గపు చర్య అన్నారు. తక్షణమే ఈటెల రాజేందర్ ప్రొఫెసర్ కె నాగేశ్వర్‌కు బేసరత్తుగా క్షమాపణ చెప్పాలని పేర్కొన్నారు.ఈటెల రాజేందర్ లాగా ఆస్తుల కోసం, స్వార్థం కోసం పార్టీలు మార్చలేదని, ఆయన ప్రొఫెసర్‌గా, ఎమ్మెల్సీగా విద్యాభివృద్ధి కోసం,పేద విద్యార్థుల చదువుల కోసం పోరాడారని తెలిపారు. పేద విద్యార్థులు, యూనివర్సిటీల కోసం ప్రజల తరఫున మాట్లాడారని పార్టీలు మార్చలేదన్నారు. బిజెపిని ప్రశ్నిస్తున్న జర్నలిస్టులు, రచయితలు, మేధావులపై దాడులు చేయడం, చంపడం కొత్త కాదని వారి చరిత్ర అంతా ఇదేనని తెలిపారు. బేశరత్తుగా ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ కు క్షమాపణలు తెలపాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు.

నష్టపోయిన రైతులను, ప్రజలను ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-మోతె

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలో వందలాది ఎకరాలలో వరి పంట నీట మునిగిందని, అనేక గ్రామాలలో ఇల్లు కూలిపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న ప్రజలను ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మోతె మండల వ్యాప్తంగా కురుస్తున్న వర్షాల మూలంగా అనేక చెరువులు, కుంటలు అలుగు పోయడం వరద బీభత్సం వల్ల నాటు పెట్టిన వరి పొలాలు మొత్తం కొట్టుకపోవడంతో రైతులుతీవ్ర ఇబ్బందులు పడుతున్నారనిఆవేదన వ్యక్తం చేశారు. వరి పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు రెవిన్యూ, వ్యవసాయ అధికారులువెంటనే గ్రామాలలో పర్యటించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల మూలంగా వందలాది ఇండ్లు నేలమట్టం అయ్యాయని ఇండ్లు కూలిపోవడంతో ప్రజలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ప్రభుత్వం వారికి సహాయక కేంద్రాలకు తరలించి భోజనం సౌకర్యం కల్పించాలని కోరారు. ఇల్లు కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లించి, వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. అలాగే నిత్యవసర వస్తువులు, వంట సరుకులు వెంటనే అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మండల వ్యాప్తంగా సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు వరద సహాయక చర్యల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

కేక్ కట్‌చేసిన టీడీపీ నాయకులు

నవతెలంగాణ-చౌటుప్పల్

తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 29 ఏళ్ల పూర్తి చేసుకొని 30వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆదివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో టీడీపీ మండల నాయకులు బడుగు లక్ష్మయ్య ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీచేశారు. దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్యగౌడ్, మండల ప్రధానకార్యదర్శి వర్కాల వెంకటేశంగౌడ్, ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలుయాదవ్, మారగోని అశోక్‌గౌడ్, చెరుకు అశోక్‌గౌడ్, యాట వెంకటేశం, గోశిక పాండు, గోగినేని కృష్ణతేజ పాల్గొన్నారు.



మూసీనది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలకేంద్రంతో పాటు ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు మూసీ నదికివరద పోటెత్తే పరిస్థితులు ఉన్నందున మూసీ నది పరివాహక ప్రాంతం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై మహేందర్ లాల్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్‌స్తంభాలకు దూరంగా ఉండాలని, రైతులు విద్యుత్ మోటార్లు ఆన్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సంగెం బొల్లేపల్లి గ్రామాల వద్ద భీమ లింగం కత్వా వద్ద రెండు గ్రామాల మధ్య మూసీ నదిపై ఉన్న లోలేవల్ బ్రిడ్జిపై మూసీనది ప్రవహిస్తుండడంతో ప్రమాదాలను నివారించడానికి రెవిన్యూ, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు ప్రయాణికులకు, వాహనదారులకు అవగాహన కల్పించి ప్రయాణికులకు రాకపోకలు నిలిపివేశారు. మండలంలోని ప్రొద్దటూర్ వర్కట్ పల్లి గ్రామాల మధ్య ఉన్న మూసీ నది ఉధృతంగా కల్వర్టు పైనుండి నీరు ప్రవహిస్తుండడంతో ప్రయాణ రాకపోకలు నిలిచిపోయాయి.

మూసీకి బదులుగా గోదావరిజలాలు ఇవ్వండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-మోత్కూరు

విషపూరితమైన మూసీనీరుతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, పశుపక్షాదులు, ప్రాణాలు కోల్పోతున్నాయని, మూసి నీరుకు బదులుగా గోదావరి నీరందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జాహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం మోత్కూర్ మండలం, పాలడుగు గ్రామ సీపీఐ(ఎం) 10 వ మహాసభ దడిపల్లి ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ మూసీనీరు, పరిశ్రమల కాలుష్యం, వ్యర్థాలు కలిసి విషపురితంగా మారాయని, ఆ నీటితో పండించిన పంటలు కూడా విషపూరితమై ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు.వాటికి బదులుగా బస్వాపురం ప్రాజెక్ట్ ద్వారా వలిగొండ చెర్వును మినీ



రిజర్వాయర్‌గా చేసి, వెల్వర్తి, పల్లెర్ల, కూరెళ్ల మీదుగా పాలడుగు చెర్వులోకి గోదావరి నీటిని ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం నిధులు కేటాయించకుండా, సమీక్షా సమావేశాలతో ప్రజలను మభ్యపెడుతుందని, గత ఇరవై ఏండ్లుగా పాలకులు బునాదిగానీ కాల్వ పూర్తి చేయడంలో విఫలం అయ్యారని విమర్శించారు.ఈ ప్రభుత్వం కూడా మాటలే తప్ప, చేతలులేవని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే విధులు కేటాంచి, ఎప్పటికి పూర్తి చేస్తుందో ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండలకార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్,కొంపల్లి ముత్తమ్మ, పిట్టల చంద్రయ్య, వెండియాదగిరి, కొంపల్లి గంగయ్య, దడిపల్లి సైదులు, మాదవి, నవనీత, కవిత, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని భువనగిరి శాసనసభ్యులు కుంభంఅనిల్‌కుమార్‌రెడ్డి కోరారు ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండి అవసరమైన చోట సహాయక చర్యలు అందించాలని సూచించారు మరో రెండు రోజులపాటు వర్షాలు కురియనున్న దృష్టి భువనగిరి జిల్లా పరిధిలోని అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న ఇండ్లలో ఎవరు నివాసం ఉండకూడదన్నారు.ఆదివారం పోచంపల్లి, బీబీనగర్ రెవెన్యూ ఇరిగేషన్ పోలీస్ అధికారులతో కలిసి



యాదగిరిగుట్టలో..

పోచంపల్లి,బీబీనగర్ మండలాల రుద్రవెల్లి జూలూరు.గ్రామంలోని మూసీ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. మూసీ పరిసర ప్రాంతాల రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు హైదరాబాదులో భారీ వర్షం దాటికి మూసి వాగు ఉప్పొంగి ప్రవహిస్తుందని లో లెవెల్ పై నుండి



ఆలేరులో..

వరద నీరు వెళ్లడం కారణంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అత్యవసర సమయాల్లో అధికారుల సహాయం తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు పాక మల్లేశంయాదవ్,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తడకవెంకటేశం, డీసీసీ ఉపాధ్యక్షులు సామమధుసూదన్‌రెడ్డి, మరి నర్సింహారెడ్డి, తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి,ఎస్సై భాస్కర్‌రెడ్డి, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

పారుతున్న పారుపల్లి బూరుపల్లి వాగులు

పలుచోట్ల కూలిన చెట్లు, నేలకొరిగిన పంటలు

రాజపేట: మూడు రోజులుగా కురుస్తున్న ఈదురుగాలుల వర్షాలతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వారిపల్లి బూరుగుపల్లి వాగులు పారుతున్నాయి.పలుచోట్ల భారీ వృక్షాలు కూలిపోవడం, పలు పంటలు నేలకొరిగాయి.విద్యుత్ ఏఈ బందారపు చంద్రశేఖర్, ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ మాట్లాడుతూ వర్షాల వల్ల రైతుల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు. అవసరమైతేనే ప్రయాణం చేయాలని వ్యవసాయ బావిల వద్ద విద్యుత్ సరఫరా ఉన్నచోట జాగ్రత్తలు తీసుకోవాలని వాగులను దాటే ప్రయత్నాలు చేయొద్దని సూచించారు.

అదేవిధంగా మండలపరిధిలోని పారుపల్లి వాగులో నీటి ప్రవాహం పెరగడంతో ఆదివారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో స్థానిక రైతులతో కలిసి వాగును సందర్శించారు.వాగును సందర్శించిన వారిలో బీసీ యువజన సంఘం నేత కడారు విజయ్ కుమార్, స్థానిక రైతులు జూకంటి సిద్దులు, నర్సయ్య,మల్లయ్య, పుల్లయ్య, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: ఆలేరు పట్టణం, మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం మధ్య రాత్రి నుండి ఆదివారం మధ్యాహ్నం 3 గంటల వరకు ఎడ తరిపి లేకుండా వర్షం కురిసింది. వర్షం కారణంగా ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా నిత్యవసర సరుకులు అమ్మె వారికి, తోపుడు బళ్లపై కూరగాయలు, పండ్లు అమ్మే వారికి, కూర్చుని అమ్మే వారు ఇబ్బందులకు గురయ్యారు. 48 గంటలలో కురిసిన వర్షానికి, నియోజకవర్గం లోని పాలు చెరువులు నిండడంతో , అలుగులు పారి ఆలేరు, కొలనుపాక మధ్యలో ఉన్న పెద్దవాగు ఓ మోస్తారు వర్షం నీరు ప్రవహిస్తుంది.వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు, తమ ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నారు. మరో 48 గంటల పాటు వర్షం కురుసే ఆకాశం ఉందని వాతావరణ పరిశీలకులు చెబుతున్నారు. విస్తారంగా కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు ఇలా నుండి బయటకు వెళ్ళవద్దని, తప్పనిసరి అయితేనే తగు జాగ్రత్తలు



రామన్నపేటలో..

తీసుకొని వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



రాజపేటలో..

మండలంలోని పలు గ్రామాలనుండి ,మండలకేంద్రానికి రాకపోకలు నిలిచిపోయాయి. వర్షంతో ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తిన, రెవెన్యూ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, అధికారులు, సిబ్బంది, అప్రమత్తంగా ఉండాలని తహసిల్దారు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్ సూచించారు.

పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

యాదగిరిగుట్ట: రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు ఇబ్బందులు పడకుండా యాదగిరిగుట్ట ప్రజలు అప్రమత్తంగా ఉండలని



భూదాన్‌పోచంపల్లిలో..



రాజపేటలో...

మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకుల సుధహేమేందర్‌గౌడ్ అన్నారు.శంకరయ్య అన్నారు.ఆదివారం గర్ల్స్ హాస్టల్లో రెండు చెట్లు విరిగి టాయిలెట్స్‌పై పడడంతో హాస్టల్ వార్డెన్ సోనీ చైర్‌పర్సన్‌కు ఫోన్ చేయడంతో హుటాహుటిన అక్కడికి వెళ్లి అక్కడ ఉన్న సమస్యను గమనించి హాస్టల్‌లో ఉన్న విద్యార్థినులందర్ని భయపడకూడదని ధైర్యం చెప్పారు.కూలిన చెట్లను మున్సిపల్ సిబ్బంది, కట్టే కోసే వ్యక్తులతో ఎలక్ట్రికల్ లైన్‌మెన్స్ వారి అసిస్టెంట్స్ సహకారంతో ఆ రెండు చెట్లని తొలగించారు. మూడో వార్డు రిజిస్ట్రేషన్ ఆఫీస్ వెనకాల నుండి కాలనీ నుండి వంగపల్లి చెర్వులోకి పారుతున్న వరద కాలువ ఉధృతిని కూడా పరిశీలించారు.గంగసానిపల్లి నుండి వచ్చే వరదకాలువ ద్వారా గుట్ట నల్లచెరువులోకి వచ్చే ఫీడర్ ఛానెల్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మూడో వార్డు కౌన్సిలర్ బూడిద సురేందర్,ఆరో వార్డు కౌన్సిలర్ బిట్టు సరోజ హరీష్ హాస్టల్ వార్డెన్ సోనీ పాల్గొన్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలను దృష్టిలో పెట్టుకొని పట్టణ ప్రజలంతా కూడా జాగ్రత్తగా ఉండాలని కరెంటు ఇనుపస్తంభాలు నీరు ఎక్కువగా నిలిచిన కుంటల దగ్గర చెరువుల దగ్గర కాలువల దగ్గరికి వెళ్లకూడదని తెలియజేశారు.

రోడ్డుకు అడ్డంగా కూలిన చెట్టు.

రామన్నపేట: రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామంలోని గుండ్రంపల్లి సుంకేనపల్లి గ్రామాల రోడ్డుకు అడ్డంగా ఒక మోస్తారుగా వీచిన గాలితోపాటు రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల భారీ వృక్షం కూలి పడిపోయింది. దీంతో రాకపోకలకు అంతరాయం కలగడంతో వెల్లంకి గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానికులు యుద్ధప్రాతిపదికన చెట్టును తొలగించి క్లియర్ చేశారు. మండల కేంద్రంలోని టీడీపీ కల్యాణమండపం వెనుక భాగంలో గతంలో నిర్మించిన సీసీ రోడ్డు కంటే ఆ తర్వాత నిర్మించిన సీసీరోడ్డు అడ్డంగా ఎత్తుగా ఉండడంతో వర్షపు నీరు వెళ్లిపోయే పరిస్థితి లేకపోవడంతో అరఫీట్ లోతుతో నీరు నిలిచిపోయింది. నీరు నిలిచిపోయి ఉండడంతో కాలనీ లోని నివాస గృహాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తడికాళ్లతోనే ఇంట్లోకి రావడం వల్ల ఇల్లంతా తడి తడిగా మారిపోయిందని, ఏలాంటి జబ్బులు వస్తాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పాత సీసీరోడ్డు లోతవుతుందని వర్షపు నీరు పోదని రెండవ సారి సీసీరోడ్డు వేస్తున్న సందర్భంలో కాంట్రాక్టర్‌కు కాలనీవాసులు విన్నవించుకున్న కాంట్రాక్టర్ వినకుండా పెడచెవిన పెట్టి నిర్మించారని కాలనీవాసుల ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఆ శాఖ అధికారులు కూడా పర్యవేక్షణ చేయకపోవడం బాధాకరమని పలువురు ఆరోపించారు.



ప్రజాసేవ చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

నవతెలంగాణ-రామన్నపేట

ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజలకు చేసిన సేవలు ఉద్యోగ విరమణ అనంతరం అవి ఎంతో సంతృప్తినిస్తాయని, ఉద్యోగ విరమణ పొందిన అనంతరం శేష జీవితంలో తోచిన విధంగా ప్రజాసేవ చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ యశోద, మండల వైద్యాధికారి అశ్వినికుమార్ అన్నారు. రామన్నపేట మండలంలోని మునిపంపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ సంబరాజు అండమ్మ పదవి విరమణ సందర్భంగా సహ ఉద్యోగులు ఘనంగా వీడ్కోలు సమావేశం స్థానిక గార్గ్య రాధేసత్య ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన అండమ్మ ను హెల్త్ సిబ్బంది, ఆశాలు వర్కర్లు, బంధువులు, స్నేహితులు, అభిమానులు ఆమెను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య శాఖలో పనిచేయటమే ఒక అదృష్టమని అలా ఆమె ప్రజాసేవ చేస్తూ అందరి మన్ననలు పొందడం స్ఫూర్తిదాయకం అన్నారు. ఆమె అందరిని ఆప్యాయంగా పలకరించేదని, డ్యూటీ సమయంలో ప్రజలకు సేవే లక్ష్యంగా పనిచేసేదన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ డాక్టర్ వసంతకుమారి, మునిపంపుల సీహెచ్ఓ చంద్రకళ, హెచ్ఈ గోపాల్, సూపర్వైజర్ వాణిశ్రీ, మల్లేష్, గాదె శ్రీనివాస్, కొండల్ రావు, ఆరోగ్య మిత్రలు మంద చంద్రయ్య, జాల సత్యనారాయణ, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు అండమ్మ బంధువులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని పాఠశాలలకు సోమవారం సెలవు

- కలెక్టర్ హనుమంతు కే.జెండగే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భారీ నుండి అతిభారీ వర్షాలు కురుస్తున్నందున జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు రేపు 2 వ తేదీ సోమవారం సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ హనుమంత్ కే.జెండగే ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని విద్యా సంస్థలు విధిగా ఈ ఆదేశాలను పాటించాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశ్యంతో విద్యా సంస్థలకు ముందస్తుగానే సోమవారం సెలవు ప్రకటించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో అతి భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలెవరూ అత్యవసర పనులు ఉంటేనే తప్ప బయటకి రావద్దని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం కారణంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిందని, దీనితో జిల్లా యంత్రాంగం పోలీస్, రెవిన్యూ, పంచాయతిరాజ్, మున్సిపల్, నీటిపారుదల శాఖ, విద్యుత్, ఆర్ అండ్ బి, వైద్య, ఆరోగ్య శాఖ వంటి కీలక అత్యవసర విభాగాలను అప్రమతం చేసి పరిస్థితులను జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర సమీక్ష జరుపుతున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో తాసిల్దారుల నేతృత్వంలో అన్ని విభాగాలు భారీ వర్ష పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. రానున్న భారీ నుంచి అతి భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు సెలవు ప్రకటించడం జరిగిందని, రేపు జరగవలసిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దుచేయడం జరిగిందని తెలిపారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే మండల స్థాయిలో స్థానిక తహసీల్దార్‌ను, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08685 293312 వినియోగించాలని కోరారు.

పేద విద్యార్థి చదువు కోసం టీఆర్ ఫౌండేషన్ ఆర్థికసాయం

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

పురపాలక కేంద్రంలో ఆదివారం రాంనగర్ కాలనీకి చెందిన నిరుపేద చేనేత కార్మికుడు బేతి మధు కుమారుడైన ఎంబీబీఎస్ మూడో సంవత్సరం సంవత్సరం చదువుతున్న భేటీ జగదీశ్‌కు చేతినిండా పని లేకపోవడంతో చదువుకోవడానికి ఇబ్బంది పడుతున్న తరుణంలో చేనేత సంక్షేమం ఏర్పడడంతో చదువుకు సంబంధించి నెలవారీ ఫీజుకు సంబంధించిన సంవత్సరం సరిపడా 30 వేల రూపాయలను టీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ తడక రమేష్ విద్యార్థికి అందించారు.చదువులో ముందుండి పేద విద్యార్థులకు సహాయం అందించడంలో తడక రమేష్ ముందుంటున్నారు.ఈ కార్యక్రమంలో టీఆర్ యువసేన అధ్యక్షుడు వల్లందాస్ ప్రవీణ్‌కుమార్, చేనేత నాయకులు చింతకింది దామోదర్, కడవేరు హనుమంతు, బోగనరసింహ, కొండ శివ, పుండరీకం, గంజి గోపాల్,ఆటిపాముల ధర్మేందర్, బడుగు మనోహర్ ,శ్రీకాంత్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



పెన్షన్ విద్రోహ దినం నిరసన ప్రదర్శన

నవతెలంగాణ-భువనగిరి అర్బన్



తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీపీఎస్ పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద వర్షంలో గొడుగులు, నల్లదుస్తులు ధరించి నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా టీజీఈజేఏసీ చైర్మెన్.మందడి ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ సీపీఎస్-యూపీఎస్ విధానాలను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.పాత పెన్షన్ విధానం సాధన కోసం టీజీజేఏసీ ఆధ్వర్యంలో దశల వారీ పోరాటాలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో, టీజీవో, ఉపాధ్యాయ, పెన్షనర్స్ సంఘం నాయకులు డి.భగత్,ఎండి.ఖదీర్, ముక్కెర్ల యాదయ్య మెతుకు సైదులు, ఎ.చిత్తరంజన్‌రెడ్డి,కవిత,లింగా అరుణమ్మ, కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, ఆర్.ఆనందం,జివి రమణారావు,జి.బాలయ్య, పెండెం శ్రీను, విజయ్, జ్ఞాన ప్రకాష్‌రెడ్డి,బాలమణి, కౌశిక్, పి.సుదర్శన్‌రెడ్డి, డి.నరేష్, కె.వెంకన్న పాల్గొన్నారు.

'ప్రజలు అప్రమత్తంగా ఉండాలి'

నవతెలంగాణ-బొమ్మలరామారం



ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలు, మరింత భారీగా వర్షాలు కురువనున్నాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో బొమ్మలరామారం మండలం ప్రజలు అప్రమితంగా ఉండాలని తహసీల్దార్ శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.చుట్టుపక్కల చెరువుల నుండి వాగులు నిండి రహదారిపై ప్రవహిస్తున్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు.శిథిలావ్యవస్థలో ఉన్న ఇండ్లు, స్తంభాలు, గోడల వద్ద ఉండవద్దని వర్షం కురుస్తున్నప్పుడు చెట్ల కింద ఉండరాదని తెలిపారు.అత్యవసరం అయితేనే తప్ప బయటకు రావద్దని,వర్షాలు కురుస్తున్నప్పుడు అనవసరంగా బయట తిరిగి సమస్యలను కొని తెచ్చుకోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రైతు కుటుంబానికి రూ.30 వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన రైతు కామునిగూడెం నరసమ్మ (65) అనారోగ్యంతో మృతిచెందారు.కాగా ఆమె కుటుంబసభ్యులకు పీఏసీఎస్ చందుపట్ల బ్యాంకు చైర్మెన్ మందడి లక్ష్మీనర్సింహారెడ్డి రూ.30వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆ సంఘం డైరెక్టర్లు బల్గూరి మధుసూదన్‌రెడ్డి, సుబ్బురు మహేందర్, సంఘం సిబ్బంది,సీఈఓ దంతూరి నర్సింహ, నల్లమాసు రాములు, ముస్కు నవీన్‌కుమార్‌రెడ్డి, సభ్యులు,రైతులు పాల్గొన్నారు.

లింగారెడ్డిగూడెంలో బోనాల వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిగూడెంలో ఆదివారం బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకొని ఆటపాటలు, డప్పు చప్పుళ్ల, శివసత్తుల విన్యాసాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం శ్రీ ముత్యాలమ్మ, శ్రీ మర్ల మైసమ్మ దేవతలతోపాటు గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.

వాసుదేవ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని పద్మశాలి సంఘం అధ్యక్షులు నోముల వాసుదేవ్, తండ్రి నోముల లక్ష్మయ్య అనారోగ్యం కారణంగా ఇటీవల మరణించడంతో మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింలు, మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత వృత్తిలో ఎంతో కళానైపుణ్యాన్ని సంపాదించుకున్న వ్యక్తి నోముల లక్ష్మయ్య అని కొనియాడారు.పరామర్శించిన వారిలో ముకుందంరెడ్డి, మాజీ సర్పంచులు ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి, అరె రాములు, అమరేందర్ రెడ్డి,వెంకటయ్య,గడ్డం అంజిరెడ్డి, ఎండీ సలీం, రమేష్, రవి,గడ్డం నాగరాజు, ఆకుల భూపతిరావు, చల్ల మోహన్‌రెడ్డి, గొట్టం విజేందర్‌రెడ్డి, దూడల రమేష్,అంకం రాజయ్య, నోముల ప్రభాకర్ ఉన్నారు.



బెల్ట్‌షాప్ యజమానిపై కేసు నమోదు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ పట్టణంలో అక్రమంగా బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న వంకాయలపాటి రామకృష్ణ కిరాణాదుకాణాన్ని తనిఖీ చేయగా 6.5 లీటర్ల లిక్కర్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని ఆదివారం చౌటుప్పల్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మన్మథకుమార్ తెలిపారు.ఎవరైనా అక్రమంగా చౌటుప్పల్ మండలంలో మద్యం అమ్మకాలు అక్రమంగా మద్యం అమ్మినట్లయితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించరాఉ.మద్యం అక్రమంగా అమ్మే వారి వివరాలు 8712662481కు తెలియజేయాలని కోరారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో బన్నీ ఫొటో స్టూడియో ప్రొప్రైటర్ కాసులబాద హరి కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందు తూ ఆదివారం మృతి చెందాడు.దీంతో ఎల్ఈడీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు బన్ని స్టూడియో హరి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు. తక్షణ సహాయంగా రూ.10వేలను ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎల్ఈడీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



ఒరిగిన విద్యుత్ స్తంభాలు .. నిలబెట్టిన విద్యుత్ శాఖ అధికారులు

నవతెలంగాణ-రామన్నపేట

ఎడతెరిపి లేకుండా రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల రామన్నపేట మండలకేంద్రంలోని భువనగిరిరోడ్డులోని లోతుకుంట (కుమ్మరికుంట) సమీపంలో విద్యుత్‌స్తంభం ఒరిగి పక్కనే ఉన్న ఇండ్లపై నెమ్మదిగా పడుతూ ఉండడంతో పక్కింటి వాళ్లు ఆ ఇండ్లలో ఉన్నవారిని అప్రమత్తం చేయడంతో హుటాహుటిన బయటికి పరుగులు తీశారు.ఇండ్లకు తాళం వేసి పక్కింట్లోకి వెళ్లి పోయారు. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పిలుచుకున్నారు.



సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ ఏ ఈ జోగుల నరసింహ, ఇతర అధికారులు, సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని గంట సమయంలోనే ఒరిగిపడిపోయిన స్తంభాన్ని యథాస్థానంలో నిలబెట్టి మరమ్మతులు నిర్వహించారు.

రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే...

భువనగిరి - చిట్యాల రోడ్డు నాలుగు లైన్లుగా అభివృద్ధి చేస్తున్న రోడ్డు పనుల్లో భాగంగా కాంట్రాక్టర్ విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ లైన్లను అమర్చారు. నెల రోజుల కిందే కురిసిన వర్షానికి రెండు విద్యుత్ స్తంభాలు ఒరిగిపోయాయిన విషయాన్ని సంబంధిత కాంట్రాక్టర్లకు విన్నవించిన పట్టించుకున్న పాపానపోలేదు. తీవ్రస్థాయిలో నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల అప్పుడు సగం ఒరిగిన విద్యుత్ స్తంభాలు గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం వల్ల పూర్తిగా ఒరిగి నివాస గృహాలపై పడిపోయాయి. ఏదైనా జరగరాని ఆస్తి నష్టం, ప్రాణనష్టం జరిగి ఉంటే బాధ్యత ఎవరు వహించే వారని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు, కాంట్రాక్టర్ బాధ్యతతో వ్యవహరించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

నవతెలంగాణ
మనుసు తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | సెప్టెంబర్ 02, 2024 | www.navatelangana.com

అవంతీపురం గుట్టపై విత్తనాలను చల్లుతున్న గాంధీనగర్ యువత

- వనజీవి రామయ్య స్ఫూర్తితో విత్తనాల లక్ష్యం పూర్తి



మిర్యాలగూడ రూరల్:గాంధీనగర్ యువత ఆధ్వర్యంలో వనజీవి రామయ్య స్ఫూర్తితో వేసవిలో లక్ష విత్తనాలు సేకరించిన యువత ఆదివారం అవంతీపురం గుట్టపై సుమారు పదివేల నేరేడు, పొగడ, తురుక, వేప, చింత, క్యాషియో పెస్టులా విత్తనాలను చల్లడం పూర్తి చేయడం జరిగిందని ప్రకృతి ప్రేమికుడు ఎ.నందీప్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణ భాగస్వామువ్వాలని, కోరారు. ఈ కార్యక్రమంలో డీ.శ్రీను, కే.రమేష్. డి.సాయినాథ్, రూహిద్, విష్ణు, రాజా, కే సైదులు, వీ.రాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

దైవచింతనతో మానసిక ప్రశాంతత

నవతెలంగాణ-చింతపల్లి



ప్రతి ఒక్కరూ దైవచింతనతో మానసిక ప్రశాంత లభిస్తుందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి, తాజా మాజీ ఎంపీటీసీ ఎగిరిశెట్టి అనిత అన్నారు.ఆదివారం చింతపల్లి మండల పరిధిలోని కుర్మపల్లి గ్రామంలో పెద్దమ్మతల్లి, ముత్యాలమ్మ, ఆలయాల్లో ప్రత్యేకపూజలు నిర్వహించి అమ్మ వార్లకు బోనాలు సమర్పించారు.ఘనంగా ఊరేగింపుతో బోనాలపండుగ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు మహిళలు పాల్గొన్నారు.

ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలి

- అత్యవసర సేవలందించేందుకు సహాయక బృందాలను ఏర్పాటు చేయాలి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

నవతెలంగాణ-దేవరకొండ

వాయుగుండంతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్,గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిలతో కలిసి ఆదివారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ నివాసంలో విలేకర్లతో మాట్లాడారు.. ప్రభుత్వం వెంటనే స్పందించి అత్యవసర సేవలందించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైతే సైన్యం సహాయం, ప్రత్యేక హెలికాప్టర్‌లు తెప్పించుకోవాలని



సూచించారు.పూర్తిగా నిండిన చెరువులు, కాలువలు తెగకుండా ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఎక్కడికక్కడ ఆపదలో ఉన్న బాధితులకు సహాయక చర్యలు అందించాలని పిలుపునిచ్చారు. మరో రెండు రోజులు భారీ వర్షాలు నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అధికారులకు సెలవులు రద్దుచేసి 24 గంటలు అప్రమత్తంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదకరంగా ప్రవహించే వరదల్లో ,చెరువులు ,కాలువలు వద్దకు ఎవరు వెళ్లకుండా పోలీసులు ప్రత్యేక భారీ కేడ్లు ఏర్పాటు చేసి ప్రజలను సురక్షితంగా కాపాడాలన్నారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు రవిచంద్ర, రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్రకుమార్,డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్, ఎన్.భాస్కర్‌రావు, పెద్ది సుదర్శన్‌రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, కంచర్ల గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఎస్ఎఫ్ఐ పోరు యాత్ర

- విజయవంతం చేయాలని గర్ల్స్ రాష్ట్ర కో కన్వీనర్ కుంచం కావ్య పిలుపు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

సంక్షేమ హాస్టల్‌ల సంరక్షణ, విద్యారంగ పరిరక్షణకై నేటి నుండి ఈనెల 6వ తేదీ వరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఎస్ఎఫ్ఐ మోటార్ సైకిల్ యాత్ర సోమవారం ప్రారంభం కానుంది. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య పిలుపునిచ్చారు. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని బిసి కళాశాల హాస్టల్‌లో నిర్వహించిన కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సంక్షేమ హాస్టల్లు, కస్తూరిభ పాఠశాలు, గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలు, ఆదర్శ పాఠశాల లోని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎస్ఎఫ్ఐ పోరు యాత్ర నిర్వహిస్తుందని తెలిపారు. ఈ పోరు యాత్ర సెప్టెంబర్ 2న మునుగోడు నియోజకవర్గం చండూరులో ప్రారంభమై నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 27 మండలాల్లో కొనసాగుతుందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేస్తూ పోరు యాత్ర కొనసాగుతుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టలు, కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులకు, గురుకుల పాఠశాల విద్యార్థులకు రోజుకు రూ.33. 55 పైసలతో మూడు పూటల భోజనం ఏ విధంగా సాధ్యమైతుందని, అంటే 7వతరగతిలోపు విద్యార్థులకు నెలకు 850రూపాయాలు 8వతరగతి నుండి 10వతరగతి విద్యార్థులకు 1050రూపాయలతో నెల రోజులు ఏ విధంగా భోజనం సాధ్యం అవుతుందో చెప్పాలని డిమాండ్ చేశారు. వేములపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థులు, మాడులపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు గత నెల రోజులుగా ఆందోళన చేస్తున్న విద్యాశాఖ అధికారులు ఏమి పట్టించుకోకుండా వ్యవహరించడం దుర్మార్గమైన చర్య అన్నారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి చేపట్ట



బోయే మోటార్ సైకిల్ యాత్ర లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచేంతవరకు ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని చెప్పారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్ల సంరక్షణ, విద్యారంగ పరిరక్షణకై పోరాడేది విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కళాశాల హాస్టల్ కమిటీ నాయకురాలు పావని, స్పందన,దివ్య జ్యోతి, సింధు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ డివిజన్‌లో భారీ వర్షం.. వేములపల్లిలో అత్యధికం 173.6. మీ మీ,

- అతిస్వల్పం నిడుమనూరులో 88.6. మీ మీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

తుఫాన్ ప్రభావంతో శుక్రవారం నుంచి మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మిర్యాలగూడ డివిజన్లో శనివారం రాత్రి ఏడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. ఉరుములు మెరుపులతో వర్షం కురిసి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. తక్కెళ్ళపాడు తడకమళ్ళ వెళ్లే రహదారి కలోడ్ పైనుంచి నీరు ప్రవహిస్తుండడంతో కొద్దిసేపు రాకపోకలు నిలిచిపోయాయి. ఇదే రహదారిపై యాద్గర్ పల్లి నుంచి ఉట్లపల్లి తక్కెలపాడు రోడ్డుపై భారీ వృక్షాలు పడడంతో ప్రయాణం కష్టతరమైంది. మిర్యాల మండలంలోని తుంగపాడు శివారు రామన్నపేట లావుడి తండాలో లెవెల్ బిడ్జి పైనుంచి వరద నీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలు కొంతమేరకు నిలిచిపోయాయి. భారీ వర్షాలకు కురుస్తున్నందున ఆర్డిఓ, ఎంపీడీవో కార్యాలయంలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి ముందస్తు జాగ్రత్త చర్యలను చేపట్టారు. రాబోయే 48 గంటలు ప్రజలు అప్రమత్తం ఉండాలని అధికారులు కోరుతున్నారు. మిర్యాలగూడలో కురిసిన భారీ వర్షాల వర్షపాతం నమోదు వివరాలు ఇలా ఉన్నాయి. డివిజన్లో అత్యధికంగా వేములపల్లి మండలంలో 173.6. మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా అతి స్వల్పంగా నీడుమనూరులో 88.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదయింది. మిర్యాలగూడలో 150.6. మీ మీ. అనుములలో 100.4. మీ మీ. త్రిపురారంలో 97.4. మీ. మీ. మాడుగుల పల్లిలో 107.4. మీ. మీ. దామరచర్లలో 152.2. మీ మీ. అడవి దేవులపల్లి లో 110.6. మీ మీ. తిరుమలగిరిసాగర్‌లో 104.2. మీ. మీ. పెద్దవూరలో 110.6. మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని ఆర్డీఓ కార్యాలయ డిప్యూటీ ఎస్ఓ సైదమ్మ తెలిపారు.



కొండమల్లేపల్లి : మండలపరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో కాల్వపల్లిరోడ్డులోని తోలమడుగు కాలనీలో రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు వర్షపు నీరంతా ఇళ్లల్లోకి భారీగా వచ్చి చేరింది.దీంతో కాలనీ రోడ్లు మొత్తం చెరువును తలపిస్తుండడంతో విషయం తెలుసుకున్న మాజీ వైస్ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపీడీవో రాంరెడ్డి, స్పెషల్ అధికారి సీస్‌రావులు, సోమవారం గ్రామాన్ని సందర్శించి జేసీబీ సహాయంతో మోరి కల్వర్టుకు అడ్డంగా ఉన్న కంపచెట్లను, చెత్తచెదారాన్ని తొలగించి ఇండ్లలోకి వచ్చిన వర్షపునీటిని మోరిగుండా కింది కుంటలోకి పోయేటట్లు చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురుస్తున్న వర్షాలకు గ్రామ ప్రజలంతా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.వీరి వెంట మాజీ ఎంపీటీసీ బొడ్డుపల్లి సైదులు, గ్రామ కార్యదర్శి శ్రావణ్‌కుమార్, బొడ్డుపల్లి శ్రీశైలం, యాదయ్య, లాల్ మొహమ్మద్, భిక్షం,శ్రీను ఉన్నారు.



మత్రిగూడ: భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ బక్క శ్రీనివాసులు అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో పర్యటించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. శిధిలావస్థలో ఉన్న గృహాలను సందర్శించి, శిధిలావస్థలో ఉన్న గృహాలలో ఉండకూడదని అందుకు ప్రత్యామ్నాయంగా తగు చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.మండలకేంద్రంలోని కస్తూర్బాపాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.విద్యార్థుల పట్ల అశ్రద్ధ వహించరాదని, సీజనల్‌వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని యాజమాన్యాలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మున్నయ్య,పంచాయతీ కార్యదర్శి యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ: భారీ వర్షాలకు పొంగిపొర్లుతున్న వాగుల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేయాలని పోలీసులకు సూచించినట్లు ఎంపీడీవో తాండ్ర నీలిమ తెలిపారు. ఆదివారం మండలంలోని ముదిగొండ, కట్టగొమ్ముతండా, కమలాపూర్, సూర్యతండా, తాటికోల్, మంగలోనిబావి తదితర గ్రామాలలో శిథిలావస్థకు చేరిన ఇండ్లను పరిశీలించారు.శిథిలావస్థలో ఉన్న ఇండ్ల నిర్మాణాలు, లూజ్‌వైర్లు, కల్వర్టును పరిశీలించారు.శిథిలావస్థ ఇండ్లలో ప్రజలు ఉండకూడదని సూచించారు.మంగలోని బావి వద్ద వర్షపు నీరు పొంగిపొర్లుతున్న తీరును పరిశీలించారు.వాహనాలు, పశువులు, ప్రజల రాకపోకలను నియంత్రించేందుకు బారీకేడ్లు ఏర్పాటు చేయాలని పోలీసులను కోరారు. ఆమె వెంట ఆయా గ్రామాల కార్యదర్శులు ఉన్నారు.

చిలుకూరు: మండలంలోని పలు గ్రామాలలో వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. శుక్రవారం శనివారం కురిసిన వర్షాలకు ఆదివారం మండలంలోని నారాయణపురం ఊర చెరువుకు నాలుగు చోట్ల గండిపడడంతో మండల వ్యాప్తంగా వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. బేతవోలు గ్రామం సబ్బేరి గూడెం గ్రామం మధ్య బేతవోలు చెరువు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోయినాయి. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్నారు చెరువుల విద్యుత్ స్తంభాల మరమ్మతులు వెంటనే చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఆత్మకూరు (ఎస్): శనివారం రాత్రి నుండి కురిసిన భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాలలోని చెరువులు అలుగు పోస్తున్నాయి. సూర్యాపేట నుండి దంతాలపల్లి రహదారిపై నిమ్మికల్ చెరువు అలుగు పోయడం వలన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సూర్యాపేట నుండి మిర్యాల వెళ్లే రహదారి ఏపూరు గ్రామంలో ఏరు ప్రవాహం పెరగడం వలన రాకపోకలు నిలిచిపోయాయి. ఆత్మకూర్ ఎస్ ఆదర్శ పాఠశాల పూర్తిగా నీటీ తో నిండిపోయింది. ఏటి వెంట ఉన్న పంట పొలాలు చాలావరకు నీట మునిగినాయి. మండల కేంద్రంలో ని చాలా ఇల్లు నీట మునిగిన ఇండ్లను తహసిల్దార్ వినోద్ కుమార్ పరిశీలన చేసినారు.



అర్వపల్లి: మండలంలో గత రాత్రి కురిసిన భారీ వర్షానికి జనావాసాలు జలమయం అయ్యాయి. మండల కేంద్రంలోని స్థానిక కేజీబీవీ పాఠశాల ఆవరణ చుట్టూ పూర్తిగా వర్షపు నీరు చేరడంతో రాత్రి విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. అధికారులు శ్రీరామ ఫంక్షన్లకు చేర్చి వారి తల్లిదండ్రులకు ఫోన్ చేసి ఇంటికి పంపించారు. వైద్యుని పిలిపించి విద్యార్థులకు ఎవరికైనా జ్వరం వచ్చిందా పరీక్షను కూడా చేయించారు. తహసిల్దార్ జై శ్రీనివాసులు ఎంపీడీవోఎంఈఓ బాలునాయక్ ఎస్ఓ నాగరాణి పూలన్ వైద్య సిబ్బంది. పంచాయతీ సిబ్బంది ఉన్నారు. అలాగే పశువైద్యశాల పూర్తిగా నీటిలో మునిగిపోయింది. కోడూరు గ్రామ శివారులో గల వాగు పూర్తిగా రావడంతో అక్కడి గ్రామానికి పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. సూర్యాపేట జిల్లా జాయింట్ కలెక్టర్ బి లత (రెవిన్యూ) పోలీస్ అధికారులతో మాట్లాడి రోడ్డు వెంబడి ఉన్న నీరు పూర్తిగా తొలగించేలా కల్వర్టు నిర్మాణాలను అక్కడక్కడ నీరు వెళ్లిలా చర్యలు తీసుకున్నారు. వారి వెంట సూర్యాపేట ఆర్డీవో వేణుమాధవ్ ఇరిగేషన్ డిఇ పిచ్చయ్య తహసిల్దార్ శ్రీనివాసులు ఎంపిడిఓ ఎంఈఓ బాలునాయక్ డిఎస్పి రవి సిఐ రఘువీర్ రెడ్డి ఎస్సై బాలకృష్ణ ఉన్నారు.

అధిక వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి



- నల్లగొండ ఆర్డీవో రవి

నవతెలంగాణ-కేతెపల్లి

అధిక వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని నల్లగొండ ఆర్డిఓ రవి అన్నారు.శనివారం కురిసిన భారీ వర్షాలకు కేతపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వృక్షాలు నేలకొరిగాయి. కొన్ని పాఠశాల భవనం పై పడటంతో పాఠశాల భవనం స్వల్పంగా ధ్వంసమైంది అని తెలియగానే సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మండల కేంద్రంలోని 65 నెంబర్ జాతీయ రహదారి వెంట ఉన్న వృక్షాలు రహదారిపై విరిగిపడ్డాయి. అధికారులు కటింగ్ మిషన్‌తో కట్ చేసి జెసిబితో విరిగి నా చెట్ల ను తొలగించారు .ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎస్ మధుసూదన్ రెడ్డి ఎంపీడీవో బి శ్రీనివాసరావు ఎం పి ఓ నాగలక్ష్మి, ఏవో బి పురుషోత్తం పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు ఉన్నారు.

నకిరేకల్: ప్రస్తుతం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రత్తి రైతులు పాటించాల్సిన సూచనలను మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ జానిమియా పలు సూచనలు చేశారు. వర్షం కురిసిన ప్రాంతాలలో నీళ్ల నిలబడిన ప్రత్తి చేనుల నుండి ముందుగా మురుగు నీటిని తీసివేయాలన్నారు. రాబోవు మూడు రోజులలో తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పంట పొలాల్లో మందులను పిచికారి చేయడం తాత్కాలికంగా వాయిదా వేయాలన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు తగ్గిన తరువాత ఎకరాకు 25 కిలోల యూరియా మరియు 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ రసాయనిక ఎరువులను పైపాటుగా 20 రోజుల మరియు 40 రోజుల వయసున్న పంటకు మొక్కల మొదళ్ళలో 7-10 సెం. మీ దూరంలో పాదులుతీసి రసాయనిక ఎరువులను వేసి మట్టితో కప్పవలెనన్నారు. ముంపుకు గురైన పంట త్వరగా కోలుకోవడానికి 19:19:19 లేదా 13-0-45 లేదా 10 గ్రా. యూరియా లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలన్నారు. నేల ద్వారా వ్యాప్తి చెందే తెగుళ్ళను నివారించుటకు 3గ్రా. కాపర్-ఆక్సీ-క్లోరైడ్ లేదా 2 గ్రా. కార్బెండజిమ్ ం మ్యాంకోజేట్ శిలీంద్రనాశక మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్టు వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలన్నారు.ప్రత్తి పంటలో వచ్చే గడ్డి జాతి మరియు వెడల్పాకు కలుపు మొక్కలను నివారించడానికి (2 నుండి 3 ఆకుల దశలో ఉన్న కలుపు మొక్కలు) 2 మి.లీ. క్విజలోఫాప్ ఇథైల్ 1.25 మి.లీ. పైరిథాయోబ్యాక్ సోడియం కలుపు మందులను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు.

తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



గత రెండు రోజులుగా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాల మూలంగా జిల్లాలో వేలాది ఎకరాలలో వరి పంట నీట మునిగిందని, అనేక గ్రామాలలో ఇల్లు కూలిపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న ప్రజలను ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాల మూలంగా అనేక చెరువులు, కుంటలు అలుగు పోయడం వరద బీభత్సంవల్ల నాటు పెట్టిన వరి పొలాలు మొత్తం కొట్టుకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వరిపంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు రెవిన్యూ, వ్యవసాయ అధికారులువెంటనే గ్రామాలలో పర్యటించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల మూలంగా వేలాది ఇండ్లు నేలమట్టం అయ్యాయని ఇండ్లు కూలిపోవడంతో ప్రజలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ప్రభుత్వం వారికి సహాయక కేంద్రాలకు తరలించి భోజనం సౌకర్యం కల్పించాలని కోరారు. ఇల్లు కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లించి, వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. అలాగే నిత్యవసర వస్తువులు, వంట సరుకులు వెంటనే అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా వ్యాప్తంగా సీపీఐ(ఎం) నాయకులు కార్యకర్తలు వరద సహాయక చర్యల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ప్రజలు ధైర్యంగా ఉండాలి : ఎమ్మెల్యే వీరేశం



నవతెలంగాణ-నకిరేకల్

రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు ధైర్యంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. ఆదివారం నకిరేకల్ పట్టణంలోని వివిధ వార్డులలో వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించారు. అనంతరం అక్కడ ప్రజలతో కలిసి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ఎవరు కూడా బయటికి రావద్దన్నారు. వరద నీరు విపరీతంగా వస్తున్న నేపథ్యంలో గండ్లు పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని పర్యవేక్షించాలని తెలిపారు. నియెజకవర్గ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర సమయాల్లో నన్ను గాని, మా కార్యాలయ సిబ్బందిని సంప్రదించవచ్చని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-నకిరేకల్



వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వాసవి క్లబ్స్ ఫౌండర్ కల్వకుంట్ల చంద్ర సేన గుప్తా జయంతి సందర్భంగా వాసవి వారోత్సవాల్లో భాగంగా ఆదివారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో నల్లగొండ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ గజ్జల రామకృష్ణ, రీజియన్ చైర్మన్ దేవరశెట్టి సత్యనారాయణ, మున్సిపల్ ఇంచార్జి చైర్మన్ మురారి శెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, వాసవి క్లబ్ కపుల్స్ చార్టర్ ప్రెసిడెంట్ గుండా గోపి కళ్యాణి, వాసవి క్లబ్ కపుల్స్ అధ్యక్షులు గుండా నరేందర్ కరుణ, కార్యదర్శి వీరవెల్లి రఘునాథ్, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, శ్రీకాకోళ్ళ వెంకన్న, దేవరశెట్టి పురుషోత్తం ,మంచుకొండ రమేష్ , గుండా శ్రీకాంత్ , గుండా సత్యం, మీలా సత్యనారాయణ పాల్గొన్నారు.

28న లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- చౌటుప్పల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మహతి వైష్ణవి

నవతెలంగాణ-చౌటుప్పల్

ఈ నెల 28న జరిగే లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మహతి వైష్ణవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సెలవుల నేపథ్యంలో ఈ నెల 14న నిర్వహించాల్సిన జాతీయ లోక్ అదాలత్‌ను ఈ నెల 28వ తేదీకి తెలంగాణ స్టేట్ లీగల్ సెల్ అథారిటీ మార్పు చేసినట్టు తెలిపారు. సత్వర కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ మంచి అవకాశమని తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాజీ మార్గం ద్వారానే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. ఎక్కువ మొత్తంలో కేసుల పరిష్కారానికి పోలీసు అధికారులు, న్యాయవాదులు కృషిచేయాలని కోరారు.

ఉద్యోగ విరమణ అనంతరం సమాజసేవలో పాల్గొనాలి

నవతెలంగాణ-రాజపేట



గౌరవమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉద్యోగ విరమణ పొందిన వారు సమాజసేవలో పాల్గొనాలని, కరుణ టీచర్ సేవలు ఆచరణీయమని సీఎంఓ పెసరు లింగారెడ్డి, ఎంఎన్ఓ చందా రమేష్ లు అన్నారు. రాజపేట మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయురాలిగా చక్కటి విద్యాబోధన చేసి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తోటి ఉపాధ్యాయుల మన్ననలు పొంది వృత్తికి గౌరవాన్ని, గుర్తింపు తెచ్చిన కొల్లి కరుణ ఉద్యోగ విరమణ అభినందన సభ శనివారం ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆమెను సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సట్టు జయంత, స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు ఇప్ప సంజీవులు,మండల నోడల్ అధికారి చందా రమేష్, పాఠశాల విద్యా కమిటీ చైర్మెన్ రేణుక, రిటైర్డ్ ఎంఈఓ బల్ల దామోదర్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్‌రెడ్డి, పాకాల క్రిస్టఫర్,ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ డి.జానయ్యసోషల్ స్కూల్ అసిస్టెంట్ బి. లెనిన్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



నకిరేకల్: నకిరేకల్ పట్టణంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కర్నాటి కాటమయ్యగౌడ్, తాటికల్ రోడ్డులో నిరుపేద కుటుంబానికి చెందిన యనమల లింగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఇరువురు మృతదేహాలను సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట ఎస్సీ సెల్ నాయకులు మామిడికాయల నాగయ్య, వంటేపాక ప్రసాద్, పందిరి సతీష్, చనగోని రాజశేఖర్, దైద సురేష్,ప్రమోద్,గాదరి నగేష్, పట్టేటి వెంకటేష్,సైదులు, వంటేపాక నక్షత్,సాయి, నర్సింగ్ మహేష్, కార్తీక్, నల్లగొండ మహేష్ మరియు సోషల్ మీడియా కోఆర్డినేటర్ వంటేపాక యాదగిరి పాల్గొన్నారు.

5

నవతెలంగాణ

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

సోమవారం | సెప్టెంబర్ 02, 2024 | www.navatelangana.com

జిట్టా కోలుకోవాలని అభిమానులు పాదయాత్ర



నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

తెలంగాణ ఉద్యమ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జిట్టా బాలకిష్టారెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని భువనగిరి ఎల్లమ్మ తల్లి దేవాలయం నుండి యాదాద్రి లక్ష్మి నరసింహస్వామి దేవాలయం వరకు 200 వందల మందితో ఆదివారం చిట్టా అభిమానులు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్ర ఎల్లమ్మ దేవాలయం నుంచి పట్టణం నుండి పాత బస్టాండ్ సాయిబాబా దేవాలయం మీదుగా మసుకుంట ఆంజనేయస్వామి దేవాలయం మీదుగా యాదాద్రిలక్ష్మీ నరసింహస్వామి దేవాలయం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో తోటకూరి వెంకటేష్‌యాదవ్, బెల్లి చంద్రశేఖర్‌యాదవ్, వల్లందాసు ఆదినారాయణ, సేవర్తి మధు, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రెసిడెంట్ జనగాం పాండు, నీల ఓం ప్రకాష్‌గౌడ్, ఏవి కిరణ్, శ్రీనివాస్‌రెడ్డి, చింతల లక్ష్మీనారాయణ, సత్తిరెడ్డి, సోమవారంశంకర్, కస్తూరిపాండు,రత్నపురం శ్రీనివాస్, సిల్వేరు మధులు పాల్గొన్నారు.

ముందు చూపు లేకపోవడం వల్లనే ఇబ్బందులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలో మున్సిపల్ మరియు రెవెన్యూ అధికారులకు ముందు చూపు లేకపోవడం వలన పట్టణ ప్రజలు చిన్నచిన్న వర్షాలకు కూడా ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుండు వెంకటేశ్వర్లు కంబాల శ్రీనివాస్ అన్నారు శివాలయం వీధిలో వరద నీరును పరిశీలించిన అనంతరం వారు మాట్లాడారు సరియైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షాలు కురిసిన సమయంలో ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులకు నష్టం వాటిల్లుతుందన్నారు లోతట్టు ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజల ఇళ్లలోకి నీరు వచ్చి నిత్యవసర వస్తువులు తడిసిపోతున్నాయని అన్నారు అధికారులు ఇప్పటికైనా సరైన డ్రైనేజీవ్యవస్థ నిర్మించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



వర్ష బీభత్సం..

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని హుజూర్నగర్ వెళ్లే ప్రధాన రహదారి ఎర్రకుంట చెరువుకి వెళ్లే కాలువ ఉధృతంగా ప్రవహించడంతో ఆ ప్రవాహ దాటికి రెండు కార్లు, రెండు ఆటోలు, ద్విచక్ర వాహనాలు కొట్టుకొని పోయినాయి. కారులో ఓ వ్యక్తి మృతి చెందాడు ఆ వ్యక్తిని పట్టణానికి చెందిన రవి(45)గా గుర్తించారు. ఆటోలలో ద్విచక్ర వాహనాలలో



కోదాడలో..

కొట్టుకపోయిన వారి సంగతి తెలియరాలేదు. పట్టణంలో అనేక ఇండ్లలోకి నీరు అపార్ట్మెంట్ సెల్లార్‌లోకి వర్షపు నీరు చేరింది. పట్టణంలోని బాలికల వసతిగృహంలోకి భారీ వర్షానికి వరద పోటెత్తడంతో బాలికలను బస్సులు సహాయంతో మరొక వసతి గృహానికి తరలించారు. వరద దాటికి పశువులు కూడా కొట్టుకుపోయి మృత్యువాత పడ్డాయి.మున్సిపల్ కార్యాలయంలోకి నీరు చేరడం వల్ల పలు రికార్డులు విలువైన సామాన్లు మొత్తం వర్షపు నీటి మయమయ్యాయి. పట్టణంలోని ఎర్రగుంట చెరువు వెళ్లే కాలువ మొత్తం ఆక్రమణకు గురికవడంతో ఆ నీరు శ్రీమన్నారాయణ కాలనీ మీదుగా హుజూర్నగర్ రోడ్డు మీదుగా ప్రవహించింది. ఆ ప్రవాహ దాటికి ఓ వ్యక్తి ద్విచక్ర వాహనం దారుడు గల్లంతయ్యాడు. హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న స్థానికులు పోలీసులు శాఖ అతడిని పట్టుకున్నారు. మున్సిపాలిటీ పరిధి లోని 10వ వార్డ్ (కొమరబండ)లో ఉన్న బ్రాంచి తపాలా కార్యాలయం, పశువుల హాస్పటల్, బస్తీ దవాఖాన, అంగనవాడి, ఇతర ప్రాంతం పూర్తిగా నీటి ప్రవాహంతో చెరువును తలపిస్తున్నాయి. పట్టణంలోని బీసీ బాలుర వసతి గృహం వద్ద వరద దాటికి మరొక వ్యక్తి మృతి చెందాడు. పట్టణానికి చెందిన వెంకటేశ్వర్లు(50)లుగా గుర్తించారు. కోదాడ పెద్ద చెరువు అలుగు పారాడంతో అనంతగిరి మండలానికి కోదాడ మండలానికి రాకపోకలు అంతరాయం ఏర్పడింది. పట్టణంలోని శ్రీరంగాపురం సమీపంలో ప్రధాన రహదారిపై ఉన్న వినాయక విగ్రహాల లోకి వరద నీరు చేరింది. దీంతో ముందు అడ్వాన్స్ ఇచ్చిన విగ్రహాలు వరద దాటికి కొట్టుకునిపోయాయని, సుమారు 30 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.

అలాగే మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో వరద దాటికి కొత్తూరు పాతఉరు మధ్య ఉన్న బ్రిడ్జి కొట్టుకుపోయి రెండు ముక్కలై రాకపోకలు బంద్ అయినాయి. దీనికి తోడు చిలుకూరు మండలం నారాయణపురం గ్రామ చెరువు తెగడంతో వరద ప్రవాహం పెరిగి తొగర్రాయి గ్రామం మీద పడింది. దీంతో తొగర్రాయి గ్రామ శివారు లోని మేళ్లచెరువు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న బ్రిడ్జిపై వరద పోటెత్తింది. దీంతో వరద ఉధృతంగా రావడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఒక కారు వాగులో కొట్టుకుపోవడంతో అధికారుల సహాయంతో ఇద్దరు వ్యక్తులు బయటపడ్డారు. అంతేకాకుండా విద్యుత్ స్తంభాలు నేలకొరకడంతో గ్రామంలో అంధకారం నెలకొన్నది. వరద దాటికి గ్రామంలోని పశువులు పలు వాహనాలు కొట్టుకొని పోయినాయి. గ్రామంలో విద్యుత్ సౌకర్యము, ప్రయాణ సౌకర్యము, మంచినీటి సౌకర్యము లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.. వరద దాటికి సమీపంలో ఉన్న రెండు ఇండ్లు వాగులో కొట్టుకొని పోయాయి. గ్రామస్తులను అధికారులు సురక్షిత ప్రాంతానికి తరలించారు. గ్రామంలోని ఇండ్లకు ఉన్న ప్రహరీ గోడలు కూడా కూలిపోయినాయి. త్వరగా గ్రామంలోని బ్రిడ్జిని ఏర్పాటు చేయాలి అని గ్రామస్తులు కోరుతున్నారు.

తుంగతుర్తి: గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని అన్ని గ్రామాలు తడిసి ముద్దయ్యాయి. ఆయా గ్రామాల్లో చెరువులు కుంటలు నిండుకుండలా మారి మత్తడి దూకుతున్నాయి, వాగులు వంకలు పొర్లిపోతున్నాయి. దీంతో ఆయా గ్రామాల్లోని చెరువులు మత్తడి దూకడంతో రైతులు తమ వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా మండల పరిధిలోని సంగెం, కేశవాపురం వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో ఆయా గ్రామాలకు రాకపోకలు



కోదాడలో..

నిలిచిపోయాయి. దీంతో సంగెం గ్రామానికి చెందిన మహిళలు పురుషులు పెద్ద ఎత్తున వాగు దగ్గరికి చేరుకొని శాంతించాలంటూ ప్రత్యేక పూజలు చేశారు. గత కొన్ని నెలలుగా సరైన వర్షపాతం లేక రైతులు వేసిన వారి పత్తి చేనులు ఎండిపోతున్న దశలో గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు రైతులు ఒకపక్క సంతోష పడుతున్న మరో పక్క చెరువు లోతట్టు ప్రాంతాల్లో వేసిన పత్తి వరి చేనులు నీట మునగడంతో రైతులకు తీవ్ర నష్టాన్ని



తుంగతుర్తిలో..

మిగిల్చింది.అంతేకాక అన్నారం వెంపటి తదితర గ్రామాల్లో ఉన్న శిథిలావస్థలో ఇండ్లు నేలకూలాయి. శిథిలావస్థలో ఇండ్లను విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దని అధికారులు ముందస్తుగా హెచ్చరికలు జారీ చేశారు.భారీ వర్షాలకు చెట్లు నేలకూలడంతో విద్యుత్ వ్యవస్థ చిన్నాభిన్నమైంది. దీంతో చాలా గ్రామాల్లో విద్యుత్ సరఫరా లేక తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.ఆదివారం సాయంత్రం నాటికి విద్యుత్ అధికారులు ఆయా గ్రామాలలో విద్యుత్తును పునరుద్ధరించారు. వాగులు చెరువుల దగ్గర ప్రజలు పెద్ద ఎత్తున చేరి చాపలు పట్టడంలో ఉత్సాహాన్ని చూపారు.పోలీసులు ముందస్తుగా చెరువుల వద్దకు వాగుల వద్దకు వెళ్లకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. భారీ వర్షాలు దృష్ట్యా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా స్థానిక సీఐ శ్రీను నాయక్ ,ఎస్సై ఏడుకొండలు, తాసిల్దార్ కంట్లమయ్య ముందస్తు చర్యలు చేపట్టారు.

రైతులందరికీ మేలు జరుగుతుంది

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ పథకం ప్రతి ఒక్క రైతుకు మేలు జరుగుతుందని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు.ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు హామీలను అమలు చేస్తూ రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతామన్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుల కష్టాలు తెలుసుకొని కుటుంబంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తున్నారన్నారు.రైతు రుణమాఫీ కోసం ప్రభుత్వం రూ.31 వేల కోట్లను నిధులు మంజూరు చేసిందన్నారు అర్హులైన రైతులందరికీ రుణమాఫీ జరుగుతుంది సాంకేతికలోపాల వల్ల కొంతమంది రైతులకు కాలేదన్నారు.వారికి కూడా రుణమాఫీ జరుగుతుందని,రైతులెవ్వరూ అధైర్యపడవద్దని సూచించారు రైతుల క్షేమం కోసంఈ ప్రాంతానికి సాగునీ అందించేందుకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భువనగిరి యాదాద్రి జిల్లాలో అనాజీపురం భూనాది గాని కాలువ ధర్మ రెడ్డి పల్లె పిలాయిపల్లి కాలువ పరిశీలించి సుమారు రూ.450 కోట్లు మంజూరు చేశారన్నారు.కాల్వ పనులు పూర్తయితే భువనగిరి పార్లమెంటు పరిధిలోని రైతులకు అందరికీ మేలు జరుగుతుందన్నారు.చేనేత కార్మికులకు బకాయి పడ్డ చేనేత కార్మికుల త్రిఫ్ట్ పథకం తెలంగాణ ప్రభుత్వం చేనేత పరిశ్రమను కార్మికులను ఆదుకొని పూర్వవైభవం తీసుకురావాలని సంకల్పంతో రూ.90 వేల కోట్లను నిధులు విడుదల చేసిందన్నారు.చేనేత కార్మికుల సమస్యలను కూడా ప్రభుత్వం పరిశీలించే కార్మికులను ఆదుకుంటుందని తెలిపారు .ఈ సమావేశంలో కాంగ్రెస్ మండలఅధ్యక్షులు పాక మల్లేశంయాదవ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశం,డీసీసీ ఉపాధ్యక్షులు సామ మధుసూదన్‌రెడ్డి, మరి నర్సింహారెడ్డి, భారత లవకుమార్, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాల వల్లే ఈ దుస్థితి

- కోదాడ మున్సిపల్ చైర్మెన్ సామినేని ప్రమీల



నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ పట్టణంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షం కారణంగా ఏర్పడిన వరద బీభత్సాన్ని అడ్డుకునేందుకు అన్ని రకాలుగా సహాయక చర్యలను ముమ్మరం చేశామని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ అన్నారు. ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రమాదేవితో కలిసి ఏర్పాటు చేసిన అత్యవసర విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిన్న రాత్రి 7 గంటల నుండి పట్టణంలో పలు వార్డులతోపాటు ప్రధాన రహదారిపై వరదనీటి ఉధృతిని తగ్గించేందుకు మున్సిపల్ సిబ్బంది పోలీస్ యంత్రాంగం రాత్రి నిద్రాహారాలు మాని సహాయక చర్యలకు తీవ్రంగా కృషి చేశామన్నారు. వరద నీరు ఇళ్లలోకి రాకుండా జెసిబిలు అన్నింటిని సమకూర్చి డివైడర్లను వరద నీరు వెళ్లకుండా అడ్డుకునే కట్టలను తొలగించి నీరు సాఫీగా వెళ్లేందుకు కృషి చేశామన్నారు. వరద కారణంగా ఎంత చెప్తున్నా వినకుండా ఇద్దరు వ్యక్తులు నీటిలో పడి చనిపోవడం ఎంతో బాధాకరం అన్నారు. ప్రజలందరూ అత్యవసరమైతే తప్పఇంటి నుంచి బయటకు రావద్దు అన్నారు. వరద బాధితులకు పునరావాసం కోసం పట్టణంలో టిటిడి కళ్యాణమండపం, గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్, బాలుర ఉన్నత పాఠశాల సిసి రెడ్డి పాఠశాలలో పునరావాసం కేంద్రాలుగా సిద్ధం చేశామని ఆహారం అన్ని సౌకర్యాలు కల్పించామని ఎవరికి ఇబ్బంది ఉన్నా కేంద్రాలకు రావచ్చు అని పిలుపునిచ్చారు. అక్రమ కట్టడాల వల్లే వరద బీభత్సం జరిగిందని ప్రభుత్వ భూములను, వాగులను, వంకలను, చెరువులను కాపాడేందుకు కొర్రా ను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. రేపు సోమవారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉదయం 8 గంటలకు కోదాడలో ముంపుకు గురైన ప్రాంతాలను పరిశీలించేందుకు హాజరవుతున్నట్లు తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకుప రిస్థితిని అదుపులోకి తెచ్చామని ప్రజలకు పూర్తిగా అండగా ఉంటామని ఆమె వెల్లడించారు. అత్యవసర సమయంలో తన నంబర్ గాని హెల్ప్ లైన్ నెంబర్ గాని సంప్రదించాలని కోరారు.

డ్రయినేజీ వ్యవస్థను మెరుగుపరచాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



హుజూర్నగర్ పట్టణ మున్సిపాలిటీ అయినప్పటికీ పట్టడానికి తగిన విధంగా డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో ఏ చిన్న వర్షం పడిన రోడ్లపైకి వరద నీరు వస్తుంది. పట్టణంలో ఎరుకల బజారు రెడ్డి బజారు మఠంపల్లి రోడ్‌లో ఆదివారం కూడా నీరు ప్రవహిస్తూ ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగింది. అక్రమ నిర్మాణాలు చేపట్టడం డ్రైనేజీలపై పైకప్పులపై స్లాబులు వేయటం మున్సిపాలిటీ వాళ్లు సకాలంలో డ్రైనేజీలో కూడికలను తీయకపోవడం వెరసి వర్షపు నీరంతా డ్రైనేజీలోకి వెళ్లి డ్రైనేజీ నీరు వర్షపు నీరు కలిసి రోడ్లపై ప్రవహిస్తుంది. దీనివల్ల అనేక రకాలైన జబ్బులు వ్యాపించే అవకాశం కూడా ఉంది పట్టణంలో 28 వార్డులు ఉన్నప్పటికీ అందుకు అనుగుణంగా పారిశుద్ధ్య సిబ్బంది లేకపోవడంతో నెలల తరబడి డ్రైనేజీలను శుభ్రపరచలేకపోతున్నారు అంతే కాకుండా అడ్డగోలుగా రోడ్లు డ్రైనేజీలు వేయటం వలన నాణ్యత లేకుండా పోతున్నాయి వేసిన రెండు మూడు సంవత్సరాలకు డ్రైనేజీలు శిధిలావస్థకు చేరుతున్నాయి పనుల పర్సంటేజీలప ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేకపోవడం వలన కూడా పట్టణ ప్రజలు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు ఇప్పటికైనా మున్సిపాలిటీ పాలకవర్గం ముందు చూపుతో వ్యవహరించకపోయినట్లయితే ఏ చిన్న వర్షం కురిసినప్పటికీ ప్రజలు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి వస్తుంది.

ఆలేటి అనిల్‌కు సన్మానం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఐఎన్‌టీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇటీవల ఎన్నికైన ఆలేటిఅనిల్‌ను కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ పార్టీలో వివిధ భాగాలలో పనిచేసిన సోదరులను ఈ సందర్భంగా కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ముత్యాలమ్మకు మొక్కులు సమర్పించుకున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ముత్యాలమ్మ అమ్మ శ్రావణమాసం ఆఖరి ఆదివారం రోజున వేలది మంది భక్తులు వచ్చారు.అమ్మ వారికి బోనం చీరలు కోళ్ల కొబ్బరికాయ పసుపు కుంకుమ పూజా ద్రవ్యాలతో అమ్మవారిని కొలుచుకున్నారు.ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి హాజరై అమ్మవారి దర్శనం చేయించి తీర్థ ప్రసాద వితరణ గావించి గుడి నిర్మాణం గురించి తెలుసుకున్నారు.అద్భుతంగా నిర్మిస్తున్న కమిటీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు అకుంఠిత దీక్షతో విరామం లేకుండా నిర్మాణం చేస్తున్న కమిటీ వారికి ప్రత్యేక ప్రశంసలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు కొల సైదులు, మాజీ మున్సిపల్ చైర్మెన్ మెరుగు రోశయ్య మాజీ వైస్‌చైర్మెన్ బంటు సైదులు, సింగిల్ విండో చైర్మెన్ బంటు శ్రీనివాస్, కోల రామస్వామి బంటు వెంకటేశ్వర్లు కొంక వెంకన్న నక్క శేఖర్ కోల రాంబాబు బంటు లక్ష్మీనారాయణ లింగంపల్లి మట్టయ్య కోల రవి కొంకా శ్రీనివాసు పర్సనబోయిన శ్రీనివాస్, నక్క బిక్షం, కోలా శ్రీనివాసు, అవతారపు మురళి, పఠాని సైదులు, దుండిగలా ప్రసాదు, దుండిగాల తిరుమల, అవధారపు ఈదయ్య, బంటు రమేష్, కొంక దుర్గయ్య, నక్క మట్టయ్య బి.సోములు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నాళ్లు ...ఇబ్బందులు...?

- బిడ్జినిర్మాణ పనులు నత్తనడక..
- రెండేండ్లు దాటినా పూర్తికాని పనులు
- గుంతలమయంగా ప్రదాన రహదారి
- వర్షం నీటితో ఇబ్బందిపడుతున్న ప్రయాణికులు
- హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయని కాంట్రాక్టర్

నవతెలంగాణ-పెద్దవూర

కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారులు అలసత్వం కారణంగా నల్లగొండ జిల్లా పెద్దవూర మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారిపై బిడ్జి పనులు రెండేండ్లైనా పూర్తికాలేదు.పనులు నత్తకే నడకలు నేర్పుతున్న చందంగా నడుస్తున్నాయి. దీంతో వాహనదారులు, వ్యాపారులు,స్థానిక ప్రజలు



ఇబ్బందులు పడుతున్నారు. వన్‌సైడ్ బిడ్జి నిర్మించుటకు ఏడాదిన్నర కాలం పట్టింది.ఆ తరువాత ఒక నిధులు రాక ఒక ఏడాది పనులు నిలిచి పోయాయి. ఆ తరువాత గత అరునెలలుగా పనులు నడుస్తున్నాయి. ఇప్పటికి పూర్తి కాకపొవడంతో బిడ్జిపై వన్‌వే లో వాహనాలు వెళుతున్నాయి.ఈ క్రమంలో బ్రిడ్జికి అను సంధానమైన రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. కనీసం ఆగుంతలను పూడ్చి వేయడంగానీ, దుమ్ము దూళి లేవకుండా నీటిని కొట్టడంగానీ చేయక పోవడంతో వాహనదారుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని వాహనదారులు వాపోతున్నారు.ఈ రహదారి గుండానే నాగార్జునసాగర్ పర్యాటక కేంద్రానికి నిత్యం వచ్చి పోయే వాహనాలు రద్దీ ఉంటుందని, అంతే గాక కోదాడ-జడ్చర్ల హైవే రోడ్డు అయినప్పటికి కనీసం కాంట్రాక్టర్ అధికారులు బిడ్జి సమీపంలో ఎ హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.వాహనదారులు తికమక అవుతూ గుంతల రోడ్డులో వచ్చే వాహనాలను తప్పించే ప్రయత్నంలో కిందపడి గాయాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గుంతలను అప్పుడప్పుడు పూడ్చు తున్నప్పటికీ ఒకరోజులోనే గుంతలుపడుతున్నాయి. పెద్దలోడ్లతో లారీలు, ఆర్టీసి బస్సులు, పెద్ద పెద్ద కంటైనర్లు నిత్యం వేలాది వాహనాలు ఈ రహదారిగుండా వెళుతున్నాయి.వాహనాల తాకిడికి లేచే దుమ్ముదూళితో వ్యాపార సముదాయాలు నిండిపోతున్నాయని ప్రజల ఆరోగ్యాలు కూడా దెబ్బతింటున్నాయని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా వర్షం పడితే బిడ్జిపై మోకాళ్ళ లోతు నీరు నిలవడంతో పాదచారులు బిడ్జిపై బురద నీటిలో నుండి వెళ్లాల్సి వస్తుందని, వెళ్లే క్రమంలో పక్కనుండి వాహనం వెళితే బురద నీరు చిమ్మి మీద పడుతున్నాయని పాదాచారులు ఇబ్బంది పడుతున్నామని అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు



స్పందించి గుంతలను పూడ్చివేసి, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని, బిడ్జిపై నీరు నిలవకుండా. చూడాలని, రోడ్డుకు మరమ్మతులు చేసి వంతెన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నారు. అంతేగాక బిడ్జి నిర్మాణపనులు నడుస్తున్న అధికారులు పనుల తీరును పరిశీలించడం లేదనే చర్చ సాగుతుంది. ఎవరికి ఇచ్చే మామూల్లు వారికీ ముందే ఇచ్చినట్లు సమాచారం. దాంతో పనులు పరిశీలనకు ఎవ్వరు కూడా రావడం లేదని విమర్శలుకూడా వినబడుతున్నాయి. కాంట్రాక్టర్ ఎప్పుడు అందుబాటులో ఉండి దగ్గర ఉండి పనులు చేయించాల్సి ఉండగా అతను కూడా ఎప్పుడో చుట్టపు చూపుగా వచ్చి వెళుతున్నట్లుగా మండలంలో చర్చ జరుగుతుంది. ఇప్పటికైనా పనులు ఆలస్యం కాకుండా చూడాలని మండలకేంద్రం ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా ముత్యాలమ్మ పండుగ

నవ తెలంగాణ-చింతలపాలెం

మండల కేంద్రంలో ముత్యాలమ్మ పండుగ బోనాలు ఘనంగా నిర్వహించారు. డప్పు వాయిద్యాలతో మహిళలు ఊరేగింపుగా అత్యంత భక్తి శ్రద్ధలతో ముత్యాలమ్మ తల్లి ఆలయానికి ప్రదర్శనగా వెళ్లి మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల ప్రదానం కార్యదర్శి సుందర మౌలేస్వర రెడ్డి, గ్రామ కార్యదర్శి పుల్లయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామకోటి రెడ్డి, వెంకటరెడ్డి, మైబల్లి, బ్రహ్మం, నరేష్, అంకిరెడ్డి, మహాత్యము, వీరబాబు, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

ప్రమాదవశాత్తు ఎడమ కాలువలో పడి మహిళ మృతి

నవతెలంగాణ-నిడమానూరు

ప్రమాదవశాత్తు సాగర్ ఎడమ కాలువలో పడి మహిళ మృతి చెందిన ఘటన మండలపరిధిలోని వేంపాడ్ వద్ద చోటు చేసుకుంది.ఎస్సై గోపాల్‌రావు వివరాల ప్రకారం.. మిర్యాలగూడ పట్టణానికి చెందిన జిల్లేపల్లి రాములమ్మ (61) కాగా నిడమానూరు మండలంలోని వేంపాడ్ గ్రామానికి కటారి సత్తయ్య తన చిన్నాన్నకు అనారోగ్య సమస్యతో బాధ పడుతున్న విషయం తెలుసుకొని అయన బాగోగులు చూసుకునేందుకు ఆరు నెలల కింద వేంపాడుకు చేరుకుంది. ఆదివారం మిర్యాలగూడ వెళ్లేందుకు సుమారు 12గంటల సమయంలో వేంపాడ్ నుండి ప్రధాన రహదారిపైకి వెళ్లే క్రమంలో కాలకృత్యాలకు వెళ్లి సాగర్ ఎడమకాలువలో కాలు జారీ పడి పోయింది. అక్కడే చేపలు పడుతున్న కొంతమంది వ్యక్తులు కాపాడేందుకు ప్రయత్నించిన్నపటికి ఆమె మృతి చెందింది.మృతురాలి కుమారుడు జిల్లేపల్లి వీరయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఘనంగా వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-రాజపేట



వ్యవసాయ శాఖలో సాధారణ బదిలీల్లో భాగంగా బదిలీ అయిన యాదగిరిగుట్ట డివిజన్ ఏడీఏ, మండల ఏఓలు, ఏఈఓలకు శనివారం సాయంత్రం మాసాయిపేట రైతువేదికలో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ మాట్లాడుతూ రైతులకు సేవ చేయడం గొప్ప అవకాశమన్నారు.యాదగిరిగుట్ట డివిజన్ పూర్వపు ఎడిఏ పద్మావతి రైతులకు మంచి సేవలు అందించారని డివిజన్ ఉద్యోగులతో సౌమ్యంగా ఉండి పని చేయించి ఉద్యోగులలో మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు.అలాగే బదిలీ అయిన మండల వ్యవసాయ అధికారులకు, ఏఈఓలకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా వచ్చిన ఏడీఏ శాంతి నిర్మలకు, ఏఓలకు, ఏఈఓలకు అభినందనలు తెలిపారు.బదిలీపై ఆలేరు వెళ్లిన ఏడీఏ పద్మావతి మాట్లాడుతూ యాదగిరిగుట్ట డివిజన్‌లో పని చేయడం గొప్ప అవకాశం గా భావిస్తున్నన్నారు. బదిలీ అయిన ఏఓలు రాజపేట- మాధవి ,మోటకొండూరు సుజాత ,యాదగిరిగుట్ట రాజేష్,తుర్కపల్లి దుర్గేశ్వరి మాట్లాడుతూ వారికి సహకరించిన అధికారులకు, రైతులకు, సీడ్ షాప్ డీలర్‌లకు, ప్రెస్‌మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట డివిజన్ ఏడీఏ శాంతి నిర్మల ,యాదగిరిగుట్ట ఏఓ సుధారాణి,తుర్కపల్లి ఏఓ శ్రీ ఉమ, డివిజన్ ఏఈఓలు,సీడ్ అండ్ ఫర్టిలైజరు షాప్ యాజమానుల జిల్లా సెక్రెటరీ పబ్బ సతీష్,సీడ్ షాప్‌ల యాజమానులు,రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వీరేశంకు క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-రాజపేట

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి నీటిపారుదలశాఖ పనులపై సమీక్షా సమావేశం కోసం శుక్రవారం ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రివర్యులు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమావేశానికి ఆహ్వానించడం కోసం మిగతా ప్రజా ప్రతినిధులతో హెలిప్యాడ్ దగ్గరికి వెళ్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని చెప్పకుండా ప్రోటోకాల్ విస్మరించి, పోలీస్ అధికారులు అడ్డుకోవడం విచారకరమని ఎంఈఎఫ్ జిల్లా ఇన్‌చార్జి ఇంజమహేష్ మాదిగ అన్నారు.ఆదివారం ఆయన రాజపేట విలేకర్లతో మాట్లాడారు. ఈ సంఘటన యావత్ మాదిగ దళిత పీడిత వర్గాల సమాజాన్ని కలిచి వేసిందన్నారు.ఒక నియోజకవర్గానికి రాజ్యాంగబద్ధంగా ప్రజల ఓట్లతో ఎన్నికైన శాసనసభ్యున్ని ప్రోటోకాల్ పాటించకుండా అడ్డుకోవడంతో సాధారణ సగటు సమాజానికి అధికారులు ఎలాంటి సందేశం ఇస్తారని ప్రశ్నించారు. ఇది పీడిత వర్గాల ఆత్మగౌరవని దెబ్బతీయడమేనని,ని ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.



భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-తుంగతుర్తి

భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్‌హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అవినీతిపరుల గుండెల్లో హైడ్రా దడ పుట్టిస్తుందని, హైడ్రా తన పని తాను చేస్తుందని, హైదరాబాద్‌ను సుందర నగరంగా తీర్చిదిద్దడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమన్నారు. త్వరలోనే తిరుమలగిరి మండలం తొండలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు 22 ఎకరాల స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటుచేసిన చెక్ డ్యాములు నీళ్లతో పరవళ్ళు తొక్కుతున్నాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని చెరువులు, కుంటలు మరమ్మత్తులకు తక్షణమే నిధులు ఏర్పాటు చేసి అధికారులతో పనులు చేయిస్తానని హామీ ఇచ్చారు. బిక్కేరు వాగు నుంచి దోసెడు ఇసుకను కూడా తీసుక పోనివ్వనని, ఇండ్లు కట్టుకునే వారికి సంబంధిత రెవెన్యూ అధికారులతో పరిమిషన్ ఇప్పించి ఇసుకను తీసుకెళ్లవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్ రావు, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, ఓరుగంటి సత్యనారాయణ, పెద్దబోయిన అజయ్ కుమార్, సుంకరి జనార్దన్, ఉప్పుల రాంబాబు, భూక్య మధు నాయక్, ముత్యాల వెంకటేశ్వర్లు, కటకం సూరయ్య, వీరబోయిన రాములు యాదవ్, అక్కినపల్లి రాములు, నరేష్ పాల్గొన్నారు.



కల్వర్టుకు తాత్కాలిక మరమ్మతులు

నవతెలంగాణ-చండూరు

మండలంలోని ఇది కూడా పుల్లెంల గ్రామాల మధ్య ఉన్న ప్రధాన రహదారి పై ఉన్న కల్వర్టు ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు కల్వర్టు కిందికి కుంగిపోయింది. దీంతో అక్కడ పెద్ద గుంతగా ఏర్పడింది. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు, ప్రమాదాలు జరగకుండా ఆర్ అండ్ బి అధికారులు శిరీష్, శ్రీనివాస్ రెడ్డిలు జెసిబి సహాయంతో మట్టిని పూడ్చి తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సీపీఐ(ఎం)మండల కార్యదర్శి చెరుకు పెద్దులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

అల్పపీడనం ప్రభావంతో గత రెండు రోజులుగా ఎడతెరప లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలంత అప్రమత్తంగా ఉండాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి చెరుకు పెద్దులు కోరారు. మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. గ్రామాలలో పాత ఇండ్లు, శిథిలవస్థలో ఉన్న నివాసాల వద్ద ప్రజలు జాగ్రత్త పాటించాలని కోరారు. ఈ వర్షలతో సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ హాస్పిటల్లో వైద్యులు అందుబాటులో ఉండాలని గ్రామాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కల్లూరు యాదగిరి ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, దండు రవి ,బుల్లెదు సైదులు, దండు శ్రీను పాల్గొన్నారు.

నేటి బీఈడీ, ఎల్‌ఎల్‌బీ పరీక్షలు వాయిదా

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

భారీ వర్షాల దృష్ట్యా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలో సోమవారం జరగాల్సిన బీఈడి, ఎల్ఎల్‌బి పరీక్షలు వాయిదా వేస్తున్నట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా ఉపేందర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించిన దృష్ట్యా సెప్టెంబర్ 2న జరగాల్సిన ఒక్క పరీక్షలు మాత్రమే వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. మూడవ తేదీ నుండి పరీక్షలు యథాతథంగా నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామికీ బోనాలు

నవతెలంగాణ-చండూరు

మండలంలోని తెరట్‌పల్లి గ్రామంలో ఘనంగా కురుమ కులాదైవం అయినా శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామికీ బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా కురుమ కులాపెద్దలు పాల్గొని గ్రామం మొత్తం పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలని సకాలంలో వర్షాలు కురుసి పాడిపంటలు పిల్లాపాపలు గ్రామం ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గొరిగే సత్తయ్య కురుమ, గట్టుప్పల్ మండల్ కేవైసీఎస్ అధ్యక్షులు బండ శ్రీకాంత్ కురుమ, పెద్ద కురుమ బండ నరేందర్ కురుమ, సేశోజి బండ యాదయ్య కురుమ, అచ్చిన రాములు, ఒగ్గు కళాకారులూ, కురుమ కుల పెద్దలు, మహిళాలు యువకులు, అధికసంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులు చెస్‌లో నైపుణ్యం సాధించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

చెస్ పోటీలలో నేటి తరం విద్యార్థులు పాల్గొంటూ నైపుణ్యం సాధించాలని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు. ఆదివారం స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్ - 9,11, 15 బాల బాలికలకు నిర్వహించిన చెస్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చదరంగం పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు షిల్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్, గండూరి శ్రీధర్, లింగారెడ్డి, మేడ సాయికుమార్, ఆర్బిటర్ జానయ్య, భిక్షం, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



మూసీ ఐదు గేట్ల ద్వారా నీటి విడుదల

నవతెలంగాణ-కేతెపల్లి

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండవ పెద్ద ప్రాజెక్టైన మూసీ ప్రాజెక్టుకు శనివారం కురిసిన భారీ వర్షానికి, ఎగువ నుంచి వరద పోటెత్తడంతో ప్రాజెక్టు 5 క్రస్ట్ గేట్లను ఎత్తి అధికారులు దిగువకు 12,270 క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు 2,3,7,8,10 క్రస్ట్ గేట్లను నాలుగు అడుగుల ఎత్తు మేరా ఎత్తి దిగువకు నీటి విడుదల చేశారు. ఎగువ నుంచి 5800 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుందని ప్రాజెక్టు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645 అడుగులు కాదు ప్రస్తుతం నేటి మట్టం 641.80 అడుగులకు చేరుకుంది. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 4.46 టీఎంసీలు కాగా ప్రస్తుతం 3. 64 టీఎంసీల నీరు నిలువ ఉందని అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండటంతో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని డ్యామ్ ఇంజనీర్లు డి ఈ చంద్రశేఖర్, ఏఈ ఉదయ్ కుమార్, మమతలు చెప్పారు. మూసి ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో ఉద్రితంగా ప్రవహిస్తున్న మూసిని భీమారం సూర్యపేట మధ్య మధ్య ఉన్న వంతెనను శనివారం నల్గొండ ఆర్డీవో రవి పరిశీలించారు.

నూతన విద్యా విధానం ద్వారా నవోదయలో బోధన....!



నవతెలంగాణ-పెద్దవూర

విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికితీయడానికి, వారిని చైతన్య వంతులను చేయడానికి, ఉన్నతమైన స్థితికి ఎదిగేలా చేయడానికి గాను నూతన విద్యావిధానం ద్వారా నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం చలకుర్తి క్యాంపు నవోదయ పాఠశాలలో నూతన విద్యావిధానం ద్వారా బోధన చేస్తున్నారు ఉపాధ్యాయులు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి, మహాత్మాగాంధీ కలలను నెరవేర్చడానికి, మోడీ స్వప్నాన్ని సాకారం చేయడానికి గాను నవోదయ విద్యాలయ సమితి న్యూఢిల్లీకి చెందిన సంగీత నాటక అకాడమి వారి చేత విద్యాలయంలో రెండు రోజులుగా అద్భుతమైన గాన కచేరి నిర్వహిస్తున్నారు.అందులో శ్రీవిద్య అద్భుతమైన గాత్రముతో సంత్ మీరాబాయి 525 వ జన్మదినాన్ని పురస్కరించుకొని మీరాభజన్ ద్వారా శ్రీకృష్ణుని లీలామృతాన్ని మా విద్యార్థులకు అధ్యాప కులందరికీ అందించి ఆనందింపజేశారు. విద్యార్థులకు చదువుతోపాటుగా బొమ్మలు వేయడం, సంగీతంలో ప్రావీణ్యాన్ని కలిగించడం,ఆటలలో నైపుణ్యాన్ని కలిగించడం లాంటి ఎన్నో ఉత్తమమైన విలువైన విద్యలను వారికి అందించడం జరుగుతుంది.అందుకే ఈ విద్యాలయాలను జిల్లాకే ప్రామాణిక విద్యాలయాలుగా (మోడల్ స్కూలుగా) పరిగణించడం మనందరికీ తెలిసిన విషయమే. ఇటువంటి విద్యాలయాలకు జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి చైర్మెన్‌గా వ్యవహరించి మార్గదర్శనం చేస్తున్నారు.ఈ కార్యక్రమాన్ని సంగీత నాటక అకాడమీ వైపు నుండి సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇంతటి అద్భుతమైన కార్యక్రమాన్ని విద్యాలయానికి అందించినందుకు విద్యాలయ ప్రస్తుత ఇన్‌చార్జి ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ స్వర్ణలత వారిని అభినందించారు. కళాకారులు,ఆర్గనైజర్ విద్యాలయాన్ని అధ్యాపకుల, విద్యార్థుల స్థితిగతులను వసతులను గమనించి ప్రశంసించారు. ఇటువంటి అద్భుతమైన కార్యక్రమాలను మున్ముందు కూడా మాకు అందించి మా పిల్లలను చైతన్యవంతులను చేయాలని కోరుకున్నారు.

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి: టీజీఈ జేఏసీ



నవతెలంగాణ-సూర్యాపేట

సీపీఎస్, యూపీఎస్ వద్దని తమకు ఓపిఎస్ మాత్రమే కావాలని టిజిఈజెఏసి జిల్లా చైర్మన్ ఎస్కే జానిమియ, సెక్రెటరీ జనరల్ డా. బి.గోపి అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా ఆదివారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం కోసం సిపిఎస్ ను రద్దు చేసి ఒపిఎస్‌ను అమలు చేయలని పేర్కొన్నారు. అలాగే ఉద్యోగుల పెండింగ్ సమస్యలన్నీ పరిష్క రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 45 తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల జే.ఏ.సి. నాయకులు యూనియన్ జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్, మైనార్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బడేసాహెబ్, జ్యోతుల చంద్రశేఖర్, చింత రెడ్డి రామలింగారెడ్డి, తంగేళ్ల జితేందర్ రెడ్డి, సోంబాబు, వెంకటయ్య, యాకయ్య, పుప్పాల వీరన్న, రేపాక లింగయ్య, వెంకటేశ్వర్లు, మట్టపల్లి రాధాకృష్ణ, గుణగంటి కృష్ణ, కస్తూరి కిషన్ ప్రసాద్, మామిడి అరవింద్, గులాం జహంగీర్, లక్కపాక ప్రవీణ్, గుణగంటి నరసింహ, కే.శేఖర్, వెంకన్న, అల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు

ఎన్‌పీఎస్‌ను తొలగించి ఓపీఎస్‌ను అమలు చేయాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు ఎన్‌పీఎస్ విధానాన్ని తొలగించి ఓపిఎస్‌ను అమలు చేయాలని ఉద్యోగుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ నాగిళ్ళ మురళి డిమాండ్ చేశారు. ఓపిఎస్ అమలు చేయనట్లయితే భవిష్యత్తులో ఉద్యోగులందరికీ కలుపుకొని పెద్ద ఎత్తున నిరసన, ధర్నా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, గెజిటెడ్ ఉద్యోగులు, పెన్షనర్స్, ఉద్యోగ, ఉపాధ్యాయ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పెన్షన్ విద్రోహ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2004 నుండి అమలైన ఎన్పిఎస్ విధానం లో ఉద్యోగుల, ప్రభుత్వ వాటా కలిపి స్టాక్ మార్కెట్లో లేదా ఈక్విటీ ఫండ్స్ బాండ్ల రూపంలో గాని పెట్టి దాని ద్వారా వచ్చే లాభాలను ఉద్యోగుల పెన్షన్ గా నిర్ణయిస్తారని తెలిపారు. ఒకవేళ స్టాక్ మార్కెట్ లో నష్టాలు వస్తే మాత్రం ఉద్యోగి చాలా నష్టపోవాల్సి వస్తుందని, పదవీ విరమణ తర్వాత ఉద్యోగులకు వారి కుటుంబీకులకు ఆసరా లేకుండా పెన్షన్ వస్తుందా లేదా అనే మీ మాంసలో జీవనం గడపాల్సి వస్తుందని ఆవేదన చెందారు. ఏప్రిల్ 2025 నుండి కేంద్ర ప్రభుత్వం కొత్తగా అమలు పరిచే యూనిఫైడ్ పెన్షన్ స్కీం (యుపిఎస్) విధానంలో కూడా ఉద్యోగులు 10 శాతం వాటా, ప్రభుత్వం 18.5. శాతం వాటాను కలిపి ఉద్యోగులకు పెన్షన్ విధానాన్ని అమలు అమలు పరచనున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల ఆవేదనను అర్థం చేసుకొని ఉద్యోగులకు వారి కుటుంబానికి ఆర్థిక భరోసా ఆర్థిక భద్రతగా ఉండే పాత పెన్షన్ విధానాన్ని ఓ పి ఎస్ ను అమలు పరచాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, జిల్లా పెన్షనర్ అసోసియేషన్ సెక్రెటరీ శ్రీశైలం, టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశం, జేఏసీ సెక్రెటరీ జనరల్ ముజీబ్, మాజీ అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, టీఎన్జీఓఎస్ జిల్లా కార్యదర్శి జె. శేఖర్‌రెడ్డి, యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు, ఫోరం అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా టీఎన్జీవో, టీజీవో కార్యవర్గం, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

నల్లగొండ జిల్లాలో 5.2 శాతం సగటు వర్షపాతం నమోదు

అత్యధికంగా నార్కట్పల్లిలో అత్యల్పంగా వేములపల్లిలో నమోదు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 5.2 శాతం సగటు వర్షపాతం నమోదయింది. అత్యధికంగా నార్కెట్పల్లి మండలంలో 32.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, గట్టుపల్, చందంపేట, మిర్యాలగూడ, నేరేడు కొమ్ము, వేములపల్లి మండలాలలో అత్యల్పంగా 0.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. జిల్లా అధికార యంత్రాంగం ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా మందస్తు చర్యలను చేపట్టింది. అందులో భాగంగా నల్లగొండ పట్టణంలోని పాతబస్తీలోనీ అక్కచెల్మాలో శిథిలావస్థ భవనంలో నివాసం ఉంటున్న ఓ తండ్రి, కుమారుని జిల్లా అధికార యంత్రాంగ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో ఉన్న నిరాశ్రయుల భవనానికి తరలించారు. అదేవిధంగా 3 వ వార్డు శేషమ్మ గూడెం లో నీరు రోడ్డుపైకి వస్తుండగా జెసిబితో సరి చేయించారు. 46వ వార్డు బొట్టుగూడలో ఇంటి గోడ కూలిపోవడంతో మట్టిని తొలగించి సహాయ చర్యలు చేపట్టారు.అదేవిధంగా దేవరకొండ రోడ్డులోని భాస్కర్ టాకీస్ కూడలిలో, నల్లగొండ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఎదురుగా గల రోడ్డు వద్ద గుంతలు ఏర్పడగా వెట్ మిస్ తో మున్సిపల్ సిబ్బంది సరి చేశారు. అదేవిధంగా మున్సిపల్ శాఖ సిబ్బంది నల్లగొండ పట్టణ వ్యాప్తంగా మూసుకుపోయిన నాళాల పుడిక తీసి రోడ్డుకు అడ్డంగా విరిగిపడ్డ చెట్లను తొలగించారు.

ఆర్డీవో పర్యటన

వర్షాల నేపథ్యంలో నల్లగొండ పట్టణంలోని వివిధ ప్రాంతాలలో నల్లగొండ ఆర్డిఓ రవి, నల్లగొండ తాసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ తో కలిసి పర్యటించారు.

మండలాల వారిగా వర్షపాతం వివరాలు...

నార్కట్పల్లి మండలంలో 32.2, చిట్యాల 24.0, కట్టంగూర్ 19.0, శాలిగౌరారం16.8, మునుగోడు 10.3,తిప్పర్తి 9.7, చండూర్9.6, నకిరేకల్ 8.5, కేతేపల్లె 8.5, నల్గొండ 6.6, గుండ్లపల్లె 4.9, మాడుగులపల్లి 4.0, మర్రిగూడ 3.0, దేవరకొండ 2.2, కనగల్, నాంపల్లి 1.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.

నిన్నటి వరకు వెలవెల.. నేడు జలకళ

నవతెలంగాణ-పెద్దవూర

నిన్నటి వరకు నీటి చుక్క లేక వెలవెల బోయిన చెరువులకు నేడు జల కళ సంతరించు కుంది.ఒకప్పుడు నిండుకుండల్లా నీటితో కళకళలాడిన ఇరిగేషన్ చెరువులుమొన్నటి వరకు చుక్క నీరు లేక వెలవెలపోయాయి. వర్షాభావ పరిస్థితుల కారణంగా చెరువులకు నీరు రాక ఆయకట్టు రైతులను ఆందోళన చెందారు. గతమూడు రోజులగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలం లో అన్ని గ్రామాల్లో చెరువులు నిండి నిండుకుండల్లా కళకళలాడుతున్నాయి. ఇలా చిన్నవి, పెద్దవి కలిపి పెద్దవూర మండలంలో 26 చెరువులు వున్నాయి. శిర్సనగండ్ల, పెద్దవూర, పోతునూరు ,ఈదులగూడెం, పెద్దవూర, పిన్న వూర, బట్టుగూడెం, కొత్తగూడెం, తెప్పలమడుగు, పెద్దగూడెం, లింగంపల్లి, చిన్నగూడెం గ్రామాలకు చెందిన వందలాది మంది రైతులు వాగును నమ్ము కుని కిలోమీటర్ల మేర పైపులైన్లు ఏర్పాటు చేసుకుని పంటలను సాగు చేసుకుంటున్నారు వారంతా సంతోషం వ్యకం చేస్తున్నారు.